
బాలానంద

పూజ్య బాపూజీ



బాలానంద

పూజ్య బాపూజీ

గ్రంథకర్త:

శ్రీ ధూళిపాళ రామమూర్తి

నవరత్న బుక్ సెంటర్
ఏలూరు రోడ్, * విజయవాడ-520002

పూజ్యబాపూజీ

రచన :
శ్రీధూళిపాళ రామమూర్తి

ప్రచురణ హక్కులు :
బి.కె.ఆర్. మూర్తి
విజయవాడ-2
ఫోన్ : 62813

ముద్రణ :
సెప్టెంబర్-1993

ముఖచిత్రం :
వి. యస్. ప్రకాశ్

ముద్రణ :
బాలాజీ ప్రింటింగ్ ప్రెస్
విజయవాడ-4

వెల : రు. 15-00

పూజ్య బాపూజీ

మనది భారతదేశము. ఈ దేశమున మునుపు నూటయేబది యేండ్ల వరకు యింగ్లీషు దొరల పాలనలో యుండియున్నది. వారి పాలనమున మన ద్రవ్యమంతయు విదేశములకు పోవుటయు, మనలను బానిసలుగా చూచుటయు జరుగుచుండెడిది. కొన్ని సంవత్సరములకు మన దేశములో విద్యావంతులు రాజకీయవేత్తలు పెక్కుమంది బయలుదేరిరి. వారి పరిపాలనము మనకెందులకు స్వతంత్రముగావలెనని యోచించసాగిరి. వారట్లు యోచించి చివరకు కాంగ్రెసు అను పేరుతో నొక రాజకీయ సంస్థను యేర్పాటుచేసిరి.

ఆ సంస్థను దాదాబాయి నౌరోజీ మొదలయినవారు ప్రారంభించిరి. అది మెల్లగా దేశములోని పెద్దల నాకర్షించింది. వారినుండి మెల్లగా నా సంస్థ మహారాష్ట్ర నాయకుడు బాలగంగాధరతిలక్, గోపాలకృష్ణగోఖలే మొదలగు మహానాయకుల చేతిలో వృద్ధిగాజొచ్చింది. పిమ్మటనది గుజరాత్ వాస్తవ్యుడు, మహోన్నత త్యాగపురుషుడు, ప్రపంచ ప్రఖ్యాతత సంపాదించి బ్రిటిషువారి పాలనము నుండి భారతదేశమును తప్పించి స్వరాజ్యము రప్పించిన మహనీయుడు మహాత్ముడను బిరుదుగల మోహన్‌దాస్ కరంచంద్‌గాంధి.

ఆయనను దేశీయులు క్లుప్తముగా గాంధీ యని మహాత్మగాంధీ అని పూజ్యబాపూజీ యనియు దేశభాగ్యవిధాత అనియు పిలుచుచూ యావద్భారతదేశ మాయన మాటమీద నడిచింది. అట్టి భారతవిధాత గాంధీమహాత్ముని చరిత్ర

వితంగా సంతోషముగానుండును. ఆయన పడిన శ్రమలు దేశమ
యుపకారము నీతి ధర్మం తప్పకుండా జీవములు పోకుండా సత
నూతనవిధానమగు యుద్ధము సహాయ నిరాకరణాస్త్రముతో చేసెను.

యీ గాంధీ ఎవరు? ఎక్కడ పుట్టాడు? ఏమేమి పను
యెట్లు దేశీయుల నొక్క త్రాడుపై నిలుపగలిగాడు? అయనలో
వుంది? యివన్నియు యీనాటివారు మరవకుండా జ్ఞాపకముతో
ప్రముఖ పుణ్యమూర్తి బాపూజీ. యిందులో బాపూజీ చరిత్రము వ
గలము. బాపు అంటె తండ్రి 'జీ' గారను గౌరవపదము అనగా
తండ్రివంటివాడని "భారతపిత" అని చెప్పదగిన మహనీయుడు
మహాత్ముని పేరు శాశ్వతముగా నిల్చిపోయింది.

గాంధీమహాత్ముడు రథసారధిగా నున్నకాలంలో మహ
వంతులు, విద్యార్ధికులు, న్యాయవాదులు, స్త్రీలు పురుషులు యావ
మహాత్ముని పిలుపుతో రంగంలోకివచ్చి యేకత్రాటిపై నిలచి మహా
వించిరి. గాంధీగారి నాయకత్వంక్రింద ప్రముఖులగు లాలాలజపతి
రంజన్‌దాస్, సేన్‌గుప్త, రాజేంద్రప్రసాద్, మోతీలాల్ నెహ్రూ,
నెహ్రూ, సరోజనీదేవి, కమలాదేవిచటోపాధ్యాయ. బులుసు
టంగుటూరి ప్రకాశం పంతులు, కొండా వెంకప్పయ్య, బ్రహ్మ
హ్మణ్యం, కామరాజు నాడార్ మొదలగువారందరూ నిలబడిరి.

యింకను చాలామంది స్త్రీలు బాలురు వృద్ధులు, విద్య
న్యాయవాదులు, ఉద్యోగులు, వర్తకులు వారు వీరనసేల సమస్త

స్వరాజ్య సంపాదనకు రంగంలో దిగి నానాకష్టములుపడి చెఱసాలకుపోయి దెబ్బలుతిని నిరాహారదీక్షలు గావించి యెన్నోవిధముల కట్టుబాటుగా నిలబ యిది మహాత్మునిలోని శక్తియని ప్రపంచమంతయు చెప్పుకొని పొంగిపోయి

గాంధీ జననము - సత్యదీక్ష

గాంధీమహాత్ముడు గుజరాత్ రాష్ట్రంలో పోరుబందరునందు జ చెను. ఆయనతల్లి పుత్తలీబాయి. తల్లిసంతానంలో కడగొట్టువాడు మన మో కరంచంద్. గుజరాత్ రాష్ట్రంలో గాంధులను తెగవారు పచారు దినుసుల వారు. ఆ వంశంలోని వాడగుటచే చివరిపేరుతో గాంధీయను పదం జేర్ చుండును. గాంధీజీ కుటుంబం మిగుల గౌరవం మర్యాదలు గల గొప్పకుటు తండ్రి రాజకోట సంస్థానమున మంత్రిపదవి చేయుచుండువాడు. అనగా కోవలోవాడు.

పుట్టినదిమొదలు యీ మహాత్ముడు తల్లిపోషణలోనుండి విద్యాబ నేర్చుకున్నాడు చిన్నతనంనుండి గ్రామపాఠశాలలో చదువుచుండువాడు. ఒ దాయన సత్యదీక్ష మనం వినగలం; బడికి పరీక్షాధికారి వచ్చెను. బాలురను క్షించుచుండెను. వారికొక లెక్కచెప్పి చేయమని పరీక్షాధికారి అనెను. కాలెక్క చేయుటరాదు, బడిపంతులు గాంధీని ప్రక్కవాని పలకచూచి లెక చూపించమని సంజ్ఞచేసెను. దొంగతనానికి సమ్మతించని యాతడు గురువు త్రోసివేసెను.

గురువు తెల్లబోయెను. పరీక్షాధికారి వెళ్ళిన పిదప గురువు గాంధీ
చూచిచేయమన్న యెందుకు చేయలేదని ప్రశ్నించెను. గాంధీ బాలుడు గు
నాకు రానిదాన్ని వచ్చినట్లు వ్రాయుట పాపము, పైగా దొంగతనంగా వ్ర
మహానేరం, నేనా నేరం చేయలేక యట్లేవున్నాననెను. గురువుగారు గాం
నియమమును చూచి మిగుల నాశ్చర్యపడెను. యిట్టివారు యింత చిన్నవం
యిట్లుందురాయని పదేవదే చింతించెను.

తనని గురువట్లు చేయమనుట తల్లికిచెప్పి తానుచేసిన పని అత
సత్యదీక్ష వివరించెను. తల్లి కుమారుని పనికి ఎంతో మెచ్చుకొనెను. ఒ
తన ఊరిలో వీధినాటకమును చూచెను అందులో పితృభక్తితో గ్రుడ్డివార
దండ్రులను కావడిలో కూర్చుండబెట్టుకొని వారిని మోయుచు పితృమాత
పరుడై యుండుట మనస్సులో హత్తుకుపోయింది. ఆ నాటకంలోని సార
బాలున కిట్లు బోధపడింది. వానిజీవితము పవిత్రమైందని యిట్లనుకొన్నాడు

యీ ధర్మపరుడు తల్లిదండ్రులను సేవించుచున్నాడు. వారి
ముఖ్యం. అదిగాక గ్రుడ్డివారగువారిని కావడిలోనుంచి మోయుచున్నాడు దీ
యనాధరక్షణం ఘనకార్య మనుకున్నాడు. మూడవది సత్యదీక్షతో వారి
సేవించుట ముఖ్యధర్మం. అతని జీవితములో మూడు ధర్మములు వ
యున్నవని వాటి సంగ్రహించుకొన్నాడు వాటిని తన జీవితంలో నాచరణ
దలచెను.

యిదికాక యింకొకనాడు హరిశ్చంద్ర నాటకం చూచెను.
మిత్రునకు రాజు వాగ్దానం చేయుటయు నాతడు దాన్ని యెట్లు నిల్పుకొ

విచారించాడు. రాజ్యము మాటకై దానం చేయుట, విశ్వామిత్రుని ఋణానికి నక్షత్రకుని వెంటబెట్టుకుని బాకీ యిచ్చువరకు తనతో నుంచుకొనుటా! భార్యాబిడ్డలను అమ్ముకొని సొమ్ము యిచ్చుటా! అతడది చాలదనుటా! చివరకు తాను కడజాతివాని కమ్ముడుపోయి ముని ఋణం తీర్చుటా! నేరానికి భార్యనైనా శిక్షించుటకు దిగుటా! ఎంత విచిత్రమగు కథ. ఒక్క మాటతో నాకు తెలియదు నేననలేదన్న మాటతో సమస్తం మిగులును గదా! సత్యవాక్యానికా హరిశ్చంద్రుడెంత విలువ యిచ్చాడు. అన్ని బాధలు సహించినాడుగాని సత్యం విడువని హరిశ్చంద్రుని దివ్య చరిత్రం తనకాదర్శంగా తీసుకొని జీవితాన్ని దిద్దదలచుకున్నాడు. ఇట్లు మహాత్ముడు చిన్ననాటినుండి నియమంగా సత్యం, అహింస ఈ రెంటిని ప్రాణప్రదంగా కాపాడనారంభించెను. ఎన్ని చిక్కులు వచ్చినా వాటిని వదలలేదు. మహాత్ముని రామభక్తి మెండు. మీకీ భక్తి యెట్లు వచ్చినది? కొందరు ప్రశ్నించిరి.

నేను చిన్నతనంలో నాటపాటలకు తిరుగుచుండువాడను. నన్ను క పెట్టుకొని మా యింటి పనిమనిషి నాకు తోడుగా వచ్చెడిది. ఆమె పేరు రంభ నాకు భయంగా నున్నప్పుడు రంభను పిలిచి రంభా, భయంగా నున్నదేమి చే మందువని యడుగుచుండగా భయం వచ్చినప్పుడెల్ల రామ! రామ! యనుకొన్న భయం తీరును. దానిని వదల వలదని గట్టిగా చెప్పింది. ఆ రంభ నాటిన యి యుపదేశం జీవితాంతం గాంధీ మహాత్ముడా చరణలో నుంచెను.

"దుర్బలకే బలరామ్" యని యాతడనుకొనువాడు. దానిలోని యర్థ బలం లేనివారికి రాముడే మహా బలం. రాముని తలచిన వారికి విచారం రాద బలం లేదను చింత కలుగదు. రామస్మరణం యెంత గొప్పగా తలచిన యం

గొప్పశక్తి పొందగలరని గాంధీగారు రంభ తనకిచ్చిన ఉపదేశాన్ని నమ్మి
కార్యాలు నెరవేర్చుకొను చుండెడివాడు. ఆయనలోని రామభక్తి నీతి నియ
యింత గొప్పవానిగా చేసినది.

బారిష్టరు చదువు - గాంధీ నియమములు

గాంధీకి చిన్నతనంలోనే వివాహం జరిగింది. ఆయన భార్య
బాయి. ఆమె మహా పుణ్యాత్మురాలు. భర్తయందు భక్తితో, ప్రేమతో
రించుచుండెడిది. ఆయన మాట కద్దు చెప్పెడిది కాదు. ఆయన గీచిన గీ
యెరుగదు. దంపతులు అన్యోన్యంగానే యుండువారు. ఇంతలో గాం
తండ్రి చనిపోయెను. అన్నగారు యిల్లు నడుపుచుండెను. గాంధీ మెట్రుకు
ప్యాసయినాడు. అన్నగారికి తన తమ్మునికి ప్లీడరీ చదువు చదివించి పెద్ద
రును చేయించవలయునని మంచి అభిప్రాయం గల్గింది.

దానితో తమ్ముని లండనులో బారిష్టరు చదువు చెప్పించు య
నుండెను. దానికి తగిన విధంగా ప్రయాణపు సరంజామా చేయుచుండెను.
మీద ప్రయాణం చేయుటకు పాసుపోర్టు సంపాదించెను. తరువాత ప్ర
సమయం దగ్గరకు వచ్చినదనగా తల్లితో గాంధీ తన ప్రమాణం మాట చె
తల్లి విని "నీవు యెంత చదువు చదివినను నేను చెప్పినవి మాత్రం
ప్రమాణం చేయ"మనెను. "అవి ఇప్పుడు వివరించుచున్నాను వినుము!

మత్తుపదార్థాలు త్రాగుట, పరస్త్రీలను వాంఛించుట, మాంసం భుజించుట
ఆ మూడు మాని యెక్కడున్నను ,యేమి చదివినను నాకభ్యంతరం లేదు.
మద్యం, మాంసం, మగువ ఈ మూడు మానవునికి నైతిక జీవితాని కడ్డంకులుగా
గ్రహింపుము. నేనున్నా లేకపోయినా నీవు వీటిని వదలివేయి. శుభంగా వెళ్ళి
రమ్మని తల్లి దీవించెను. విదేశాలలో తిరుగు వారు వీటిని వదలి యుండుట కష్టం
గదా!

బొంబాయి రేవులో నావనెక్కెను. అందులో లండన్ ప్రయాణం
చేయు భారతీయులు పెక్కుమంది కలరు. వారితో మాట్లాడుటకు గాంధీకి చాల
సిగ్గు పదిమందిలో నిలబడి మాట్లాడలేక పోవువాడు. విదేశీయులతో ఇంగ్లీషు
మాట్లాడిన యేమి తప్పులు వచ్చునేమోయని భయంతో పెదవి విప్పువాడు కాడు.
ఆ యోడలో బొంబాయికి చెందిన పెద్ద పేరు పొందిన ఫిరోజ్‌షా మెహతా కూడా
యున్నారు. మెల్లగా మెహతాగారిని కలుసుకొని పలుకరించి తన విషయం
చెప్పెను.

గాంధీ! నీవు చొరవ చేసి మాట్లాడవలయును. భారతీయులమైన
మనకు యింగ్లీషు మాతృభాష కాదుగదా! మనం మాట్లాడుచున్నప్పుడే యెదుట
వారికి మన విషయం తెలియును. వారు పొరపాట్లున్న దిద్దెదరు. ఎవరితో పలుక
కున్న యెట్లు పరదేశాలలో తిరిగెదవు. నీవు భయపడనక్కర లేదని ధైర్యమిచ్చి
మాట్లాడమని చెప్పి తన కుపకారం చేసెనని చెప్పుచుండెడివాడు. ఇరువదొక్క
రోజునకి బొంబాయి నుండి లండను నగరం చేరెను.

అక్కడ దిగిన తరువాత హోటళ్ళలో భోజనం చేయవలయును గదా!
అది శాఖాహార శాలా; మాంసాహార శాలా! యని తెలుసుకొనుటయే కష్టమయినది.

చివరకు శాఖాహార శాలలో యెట్లో భోజనం చేసిన పిదప బిల్లు చెల్లిం
పడి సొమ్ము యెంతయోయని చూచెను. ఆ సొమ్ముతో నెలరోజు
వచ్చునని భయపడి తాను స్వయంగా వండుకొనుటకు ప్రయత్నం
లండను పట్టణానికి దూరంగా వున్న పేటలలో నున్న ఖర్చు తక్కువ
శోధించసాగెను.

అక్కడ యింటిలో సభ్యునిగా చేరకున్న యింటిలో క
కూడదు. గృహాతిధి అను పేరుతో యింటిలో నుండవచ్చును. ఇంటి
సొమ్ము జమకట్టవలయును. ఆ ఇంటిలో నొక భాగంలో తానుండి వ
కొని తినుచు బారిష్టరు చదువులో చేరి చదువుచుండెను.

బారిష్టరు చదువు పేరుగాని అందులో పెద్ద చదువు లుండ
న్యాయశాస్త్ర గ్రంథాలలోని విషయాలు విద్యార్థి తాను చదువుకొని వ
టించవలెను. కాని ముఖ్యమగునవి పార్టీ విందులు. యెవరు యె
విందులు చేసిన వారికి పట్టా యిచ్చెదరు.

గాంధీ న్యాయశాస్త్ర కళాధ్యయనం గావించుచు పేటలో
గృహాతిధిగా మసలుచు కాలం గడుపుచుండెను. ఆ యింటి యి
కుమార్తె కలదు. ఆమె గాంధీ అన్న ప్రేమతో తిరుగుచుండెడిది.
పెంచుకొని మిగుల నాదరం గన్పింప తోడుపడునట్లుండెడిది. ప్రే
ముందుగా పెండ్లి చేసుకొనరు. వారి నియమాలు వేరుగా నుండును
వారు కొన్నాళ్ళు కలసి తిరుగవలెను. ఒంటరిపాటుగా వారిద్దరూ
మాట్లాడుకొనవచ్చును.

వారి కుమార్తె గాంధీతో ప్రతి ఆదివారము షికారునకు దగ్గరలో యుండు చిన్న పర్వతప్రాంతమునకు వెళ్ళుచుండెడిది. ముద్దుముచ్చటలు పలుకుచూ చిరునవ్వులు కురిపించుచుండెను. గాంధీ తనకు వివాహమైనిదని ముందు చెప్పలేదు. ఆమె తన ప్రేమనంతకంతకు పెంచుకొనుచు యెప్పుడో మాట్లాడ వచ్చునని యింటలోవారికి చెప్పదలచెను. ఒకనాటి షికారురోజున కొండప్రాంతమునకుజేరి కూర్చున్నప్పుడామె గాంధీని చూచి "నీవు నాయందు మిగుల మక్కువతో నున్నట్లు గ్రహించితిని. నాకుకూడ నీయందట్లే యున్నది. మనము మావాళ్ళతో చెప్పి దాంపత్యజీవనము నడుపుకొందమ"ని సూచించగావిని అప్పుడు గాంధీ నాకు పెండ్లి అయ్యింది సంతానముకూడ వున్నదనెను. దానితో ఆమె మనస్సు చివుక్కుమనెను. పెండ్లియైనవాడు యింటిలో గృహతిధిగా కన్య యున్నప్పుడు వుండరాదని యీ విషయము విన్నతరువాత ఆమె తల్లిదండ్రులు చెప్పి వసతిగృహము దాటించిరి.

గాంధీ యింకొక గృహము చూచుకొని అందులోకి మకాము మార్చుకొని బారిష్టరు పరీక్షకు చదువుచుండెను. తీరికసమయములందు శాఖాహారము దాని ఉపయోగములు గురించి ప్రచారము చేయదలచెను. లండనులో శాఖాహార ప్రచార సంస్థ యొకటి మేధావులుచేరి పెట్టిరి. ఆ సంస్థలో తానుకూడా సభ్యత్వము సంపాదించి ప్రచారసభలకు పోవుచూ ప్రోద్బలము చేయసాగెను. ఇప్పుడు గాంధీ లండనులో కొంతస్థానము సంపాదించి చురుకుగా వారలతో మసలసాగెను.

అతడు క్రమక్రమముగా బారిష్టరు పరీక్షకు సిద్ధపడుచు యింటివద్ద నుండి సొమ్ము తెప్పించుకొని మితమగు వ్యయముతో అచట కాలక్షేపము చేయు

చుండెను. ఇంటిలో పరిస్థితులు ఎక్కువ ఖర్చుచేయుటకు విలాసజీవన పుట్టకు సమ్మతించవని గాంధీ యెరుగును. యెట్లోయట్లు బారిష్ట పట్టా పోవలెను. తనకై తన యన్నగారు కొండంత కోరికలతో నున్నాడు. వచ్చినచో లక్షలు లక్షలు తమ్ముడార్జించునని భావించుచుండువానికి తృ ష్టరుపట్టా పుచ్చుకొను కాలము సమీపించింది. తాను చేయవలసిన విం వున్నాయో అన్నీ చేసెను. పరమానందముగా పట్టాపొందెను. గాంధీ సంతోషించెను. తరువాత యింటికిముఖముపట్టి కృతార్థతకు సంతోషించి జేరెను.

పాపము తన కుమారునికి పట్టావచ్చి బారిష్టరు పదవితో చూచుయోగము లేకపోవుటచే గాంధీతల్లి కొడుకు రాకుండానే మ తల్లి మరణమునకు గాంధీ యెంతయో విచారించెను. కొంతకాలమున మరణవిచారము పోగొట్టుకొని ముందుయత్నములో నుండెను.

తన సమీపములో నున్న హైకోర్టు బొంబాయిలో గలదు. గారి ప్రోత్సాహముతో గాంధీ తాను న్యాయవాదిగా హైకోర్టులో తన పే చేసుకొని న్యాయవాదుల పేర్లతో జతపరచబడింది. తరువాత ప్రతిరో హైకోర్టుకు హాజరగుటయు బారులో కూర్చుండుటయుతప్ప కేసులు లేవు. ఆయన మొదట బారిష్టరుగా జేరినపిదప ఒక కక్షిదారు తన వాదించమని వకాలత్తు యిచ్చెను. ఆయన సమ్మతించి వకాలత్తు కోర్టులో దాఖలుచేసెను.

విచారణ సమయము వచ్చింది. కక్షిదారు గాంధిని సమీపించి విచారణరోజు తమరు సిద్ధపడి వాదించవలెనని చెప్పగా విని కక్షిదా

నీవు యింకొకరికి వకాలత్తు యిచ్చుకొమ్ము, నేను జడ్జీలయెదుట మాట్లాడలేను పొమ్మని యాతని కాగితము లతని కిచ్చివేసెను. ఇంతటి ధైర్యశాలిని యెవరు నమ్మి న్యాయవాదిగా నుంచుకొందురు. బొంబాయిలో గిర్గాములో కాపురముండుటయేగాని ఖర్చులకుకూడ సొమ్ము వచ్చుటలేనందుకు అన్నగారు యోచించి తమ్ముని అభివృద్ధికి ఉపాయము ఆలోచించెను.

గాంధీ దక్షిణాఫ్రికా యాత్ర

గాంధీ సోదరునకు బొంబాయిలో ధనవంతులతో పరిచయమున్నది. వారితో తన తమ్ముడు బారిష్టరని, గిర్గాములో నున్నాడని యెక్కడికైనా యవసరమున్న కేసుల విచారణకు వచ్చునని ప్రచారం చేయుచుండెను. 'దక్షిణాఫ్రికా ఖండం మనకు సమానరేఖమీద లేకున్నను భూమధ్యరేఖపైనగల ఖండము. బొంబాయిలోని ధనవంతులగు మహమ్మదీయులకు దక్షిణాఫ్రికా ఖండంలో పెద్ద పెద్ద వ్యాపారములు గలవు. కోట్లాది ద్రవ్యంతో వ్యాపారం సాగించుచుండువారు.

వారల నొకనాడు గాంధీ సోదరుడు కలుసుకొని వారి వ్యాపారములు గురించి మాట్లాడసాగెను. వారు తమ తాలూకు ఖాతా పుస్తకములు వ్యాపార లెక్కలు చూడగలవాడు. పనివచ్చినప్పుడు న్యాయస్థానంలో నిలబడి తమవాజ్యములు చూడగలవాడగు న్యాయవాది పరీక్షప్యాసగువాడున్న మాకు కావలెను. ఎరి ఖర్చులు మేమే భరింతుము. కావలసిన సదుపాయాలన్ని చేయుదుము. అక్కడ నివాసముండవలెనని వారు చెప్పిరి. తన తమ్ముడు సంపాదనపరుడగునని తలంచి వారితో యిట్లనెను.

మెల్ల మెల్లగా అచటి పరిస్థితులు, వారి చర్యలు, నల్ల జాతి పా
రాక్షసకృత్యాలు కనిపెట్టసాగెను. తాను వచ్చిన పని చూచుకొనుచుండెన
వర్తకుల చిక్కులన్నియు మెల మెల్లగా విడదీయసాగెను. తమ పనుం
చుచూ అచటి తోటి భారతీయుల దుస్థితిని విచారించసాగెను. ఎంత పెద్ద
లయినా అచట గవ్వకు కొఱగాకుండా వారి దయా ధర్మములపై ఆ
యుండవలసిందే! మారు చెప్పితే వర్తకానికి విఘాతము వచ్చును. డబ
నంగా మానుషమును వదలిపెట్టిరి.

గాంధీ హృదయములో ఈ భారతీయ పరాభవము బాధిం
వారి లెక్కలు చూచుచు పనియున్న వేళలకు న్యాయవాదిగా న్యాయ
పోవలసి వచ్చెను. నల్లవారికి మంగళ్ళు పనిచేయరు. చాకళ్ళు బట్టలు తక
పనులు వారే చేసుకోవలెను. ఇంతటి గౌరవ హీనమగు జీవితములను
చుండుట కాశ్చర్యము, విచారము పొందెను.

తాను న్యాయస్థానాలకు పోయి తన పేరు న్యాయవాదుల
యెట్లో వేయించుకొనెను. కోర్టుకు వచ్చినప్పుడల్లా తెల్లజాతి న్యాయ
ఈతన్ని అసహ్యముగా చూచుచుండిరి.

అక్కడనుండియే గాంధీ తన మర్యాద నిలబెట్టుకొని స్వ
మర్యాదను నిల్పుటకు ప్రతినిధిగానుండ యత్నము సాగించుచుండెను.
ఫ్రికాలోని భారతీయుల నందరను జతపరచి సంఘముగా నిలబెట్టవలెను.
ద్వారా తమ హక్కులకు పోరాడవలెను. వచ్చిన పనికన్నా ఇది ముఖ
దని భావించెను. తాను న్యాయస్థానాలకు వెళ్ళునప్పుడు భారతీయ సంప్రద

తలపాగా ధరించుట వారు జూచి కొంతకాల మాటంకపరచిరి. గాంధీ పార్ల మెంటుకు వ్రాసి దేశీయ పద్ధతిన రావచ్చునని పించెను.

కొన్నాళ్ళు పోయిన తర్వాత తాను వచ్చిన వర్తకుల ఇంటిలో నొక సమయం జూచి ముఖ్యులగువారలను కొందరను చేరదీసి తనలోని యభిప్రాయం చెప్పగా వారందరూ సమ్మతించిరి. ఇట్లు సమ్మతిని తెలియజేయుటకు సంఘమును యేర్పాటు చేయుటకు పునాదిగా ముఖ్యులతో మాట్లాడి దక్షిణాఫ్రికా భారతీయ సంఘమని పేరు పెట్టి అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోశాధికారి కార్యదర్శులను ఎన్నుకొని రల్పిరి.

ఈ సంఘంలో సభ్యులుగా అచటి భారతీయులను వరుసగా చేర్చసాగిరి. ఈ సంఘం క్రమంగా పెద్దది కాసాగింది! అందరూ ఇందులో సభ్యులుగా నుండిరి! ఇది క్రమంగా యా దేశమంతయూ ప్రాకజొచ్చెను! భారతీయుల హక్కులు సంపాదించుటకు సంఘమేర్పరచుకొని బలవంతులగుచున్నారు.

వీరిని కనిపెట్టి చూడవలెను, లేకున్న మన మర్యాదలు క్షీణించునని తెల్లవారు తలచుచుండిరి. క్రమంగా గాంధీ తన కార్యము జూచుచు నచట బారిష్టరు బోర్డు కట్టి న్యాయవాద వృత్తిని గూడా చేపట్టెను.

గాంధీ న్యాయవాద వృత్తిలో దిగిన పిదప భారతీయులు తమ తమ వ్యాపారముల లావాదేవీలు గాంధీచేతనే చూపించుకొనుచుండిరి. క్రమంగా గాంధీ పేరు ప్రచారంలోకి వచ్చుచుండెను.

నల్లవారందరూ గాంధీ వద్దకు వచ్చి తమ వాజ్యములు, నేరవిషయములు పరాభవములు విన్నవించగా నాతడు న్యాయస్థానాలలో వారి తరఫున వాదించెడి

వాడు. అందుచే నాతనికి "కూలీల బారిష్టర"ని పేరు పెట్టిరి. ప్రవాహం
చుండు కేసులను తన భారతీయ సోదరుల పక్షమున నిలబడి హెచ్చు
చుతూ క్రమంగా తెల్లవారి బలము దిగునట్లు జూచుచుండెను.

వారి సంఘంలో సభ్యులను జేర్చి సభ్యత్వ రుసుము ప్రోగ
చోట నిలువ చేసెను! అవసర సమయములలో అనగా భారతీయ పర
మందు తగిన రీతిగా సొమ్ము వ్యయము చేయుచు జాగ్రత్తగా సంఘవ్య
నడిపించుచుండెను. దక్షిణాఫ్రికాలో గాంధీ బలము పెరుగుటయు, భారతీ
రేకమగుటయు, బల నిర్ణయముతో సంఘము నిల్చుటయు చిత్రమయ్యె

రాను రాను గాంధీ చర్యలు తెల్లవారికి చాలా బాధాకరముగా
వారు ఏమి చేయవలెను? యెట్లు వీనిని జయింతుమా యని యోచించసాగి
బలమే బలము గదా! క్రమ క్రమంగా దూరంగా నున్నవారలు కూడా
ములో సభ్యులుగా జేరి వారి బాధలు చెప్పుకొనుచు న్యాయస్థానములకు
గొనిపోయి వాదించుకొనుచుండిరి. తరువాత వారంపరూ యింత పని గ
వచ్చిందని యాతనిపై తీరని పగతో తిరుగుచుండిరి. ఇప్పుడు భారతీయ
యేకగ్రీవముగా నుండిది.

సంఘబలము - భారతీయుల తిరుగుబాటు

దక్షిణాఫ్రికాలో భారతీయ సంఘము మంచి పేరులోకి
యెక్కడ భారతీయునికి అపకారము జరిగినా సంఘమువారు కలు
దాన్ని నివారించుచుండిరి. కూలీలను హింసించినా, శలవు లీయకపోయి

ములు సక్రమముగా ముట్టజెప్పకున్నా నిందగా మాట్లాడినా సంఘమునకు వారి
తెలియజేయుదురు. వారిపై చర్యలు న్యాయస్థానములయందు నడిపింతురు! తమక
ప్రక్కలో బల్లెమువలె భారతీయ సంఘము తమ్మెదిరించుటతో వారిలో వారి
కోపము పెరిగిపోవుచు న్యాయ విరుద్ధముగా నడువసాగిరి.

సంఘమువారు తెల్లవారి యన్యాయము లెదుర్కొనుటకు కూలీలన
కట్టుబాటుగా పనులలోనికి యేదో కారణముతో మానిపించుచు వారికి పనుల
కాకుండ చేయుచుండిరి. కూలీలు కట్టుగా మానుటలో వారికి శరఃకంపరము బయల
దేరినది. ఏమి చేయుటకు తోచదు. వారిని బ్రతిమాల నిష్టముండదు. పనుల
సాగకపోవుటచే తోటలు, పొలములు సరిగానుండకుండ నష్టము వచ్చుచుండెడిది

ఇట్లు విప్లవ లక్షణములతో సంఘమువారి నెదిరించుచుండెను. వారి
కంటకముగా నుండెను. ఎట్లో వారిని మధ్యవర్తుల కృతముగా ప్రభుత్వము వార
యొత్తిడులతోనో పనులు సాగించుచుండిరి. ప్రభుత్వము నష్టము వచ్చు సం
రించు వారలకు శిక్షలు విధించి బలాత్కారముగా పనులు చేయించుటకు చూతురు
సంఘము ద్వారా పార్లమెంటునకీ యన్యాయములు తెలియజేయుచుండువారు. ఈ
సంఘమును తెల్లవారందరూ జేరి దీని "అక్రమసంఘ"మని పిలవజూచి వీరుకూడ
పార్లమెంటులో నీవిషయమును గురించి సొమ్ము వెచ్చించి పోరాడసాగిరి.

క్రమముగా నీ సంఘ ప్రాబల్యము తగ్గించుటకు యత్నించుచు వారు
డగా యింత తీవ్రమగు రాజకీయమును మీరు నిలబడి చక్కదిద్దవలయును. మీ
రొంటరిగా యెన్నాళ్ళుండెదరు. మీ కుటుంబమును తెచ్చుకొని న్యాయవాద వృ

చేయుచు మమ్మాదుకొనుడని చెప్పిరి. మేము మీకు వలసిన సహాం
బలముతో చేయుదుము. మీరు లేకున్న యీ తెల్లవారు ప్రాణముల
మమ్ము నటిపించువారు లేరు. మన దేశమునకు వెళ్ళి వేగముగా
మును గొనిరండని వారు ప్రోత్సహించిరి.

ఆ మాటలకు గాంధీ సమ్మతించి భారతదేశమునకు
అక్కడి విషయములు మనదేశములో వివరముగా ప్రచారము చేసి
కల కెక్కించెను. ఇట్లు వారిని గురించి గాంధీ భారతదేశములో దక్షి
తెల్ల దౌష్ట్యములను యన్ని పత్రికలలో వ్రాయగా పశ్చిమ దేశముల
కలు గూడ దీనిని ప్రచురించినవి. ఈ గాంధియే యింతకు మూలకా
యిక్కడ వచ్చినప్పుడు చంపివేయవలయునని వారిలో వారు నిశ్చం

దక్షిణాఫ్రికా కల్లోలము

కొన్నాళ్ళకు గాంధీ కుటుంబముతో దక్షిణాఫ్రికా ప్రయ
ప్పెను. పెక్కుమంది గాంధీని భారతదేశములో సాగనంపిరి. గాం
వచ్చుచున్నాడన్న వార్తలు వార్తా పత్రికల ద్వారా తెలియవచ్చిన
నుండువారు గాంధీని యీ ఖండపు మీద యడుగు పెట్టనీయరాదని
యత్నము చేయవలయునని ముందునుండి యోచించసాగిరి. గాంధి
చున్న యోడను నిలుపు చేయించనుండిరి. ఏదో మిష మీద దానిని
టకు తెల్లవారు నిశ్చయించుకొనిరి. ఓడను దర్బాన్ రేవులో దూరప
దొక్కరోజు క్వారంటీనులో నుంచిరి.

క్వారంటీనులో నుంచుటనగా నోడలోని వారాగరాదనియు నోడలోని
వారికి యేవో యంటు వ్యాధులున్నవనియు కొన్ని రోజులు దూరముగా నుంచినచ
యంటు వ్యాధుల ప్రసారము తగ్గునని దాని యుద్దేశము. వీరి యుద్దేశము గాంధి
ఇబ్బందిపెట్టి యెట్లయిన త్రిప్పి పంపివేయవలయునని ఈ పన్నాగము పన్ని
ఇరువదొక్కరోజు ఓడలోని వారల్లే దిగుటకు వీలులేక యందే యుండి
కొందరు మాత్రము గాంధి నీవు తిరిగి పొమ్ము, నీవు దిగనిచో ప్రాణములు దక్క
వని వారి యత్నమంతయు రహస్యముగా తెలియజేయగా గాంధి దానిని పట్టిం
కొనలేదు.

బలము లేని వారికి రాముడే బలమని నమ్మిన మన గాంధి ముందేమి
జరుగునో చూడవలెను పిరికినై నేను తిరిగి పోవను. నేను చేయు పనికి రాము
సంతసించిన నాకపకారము జరుగదు. నాకు భయమెందుకు? ధైర్యముతో దుర
ర్గుల నెదిరించవలెను, కష్టములు సహించవలయును, విజయమును సాధించవ
యును. ఇది కర్మ వీరుని సిద్ధాంతము నాయదికర్మవీర సిద్ధాంతముగా మరణవ
నకు శంకించను.

సత్యమునకై ధర్మయుద్ధము చేయుదునని నిశ్చయముతో క్వారంటీ
రోజులు మెల్లగా పూర్తియైనవి. ప్రజలు గాంధి రాకకై ఎదురు చూచుచుండి
తెల్లవారు స్త్రీ పురుషాదులు సమస్తము రేవులోనికి వచ్చిరి. గాంధిని చంపవలెన
యత్నములో నుండిరి. గాంధి నావ దిగగానే యాతని కుటుంబమును సురక్షితం
యింటికి మిత్రులు చేర్చిరి. గాంధిని చూచుట తడవుగా మంపివడి యాతనిపై కో
గ్రుడ్లు, రాళ్ళు విసరసాగిరి. అతడు ముందుకు సాగిపోవుచుండగా వారలు విర
కొని మీదపడగనే పోలీసు పెద్ద యుద్యోగి భార్య వచ్చుచుండెను.

మీరు చేయు దుర్మార్గము సహించలేక నాతనికి ప్రమా
తన గొడుగునడ్డు పెట్టెను.

వారంవరది చూసి సిగ్గులేదా! నల్లవాడు శత్రువు. వాని
యని నిందించిరి. ఆమె గాంధిని తన యింటికి గొనిపోయి తన
సేయమని యప్పగించెను. పోలీసు పెద్ద యధికారి ఇంటి కావల
కెరటాల వలె నిండిపోయింది. పెద్ద కేకలు, నిందలు. గాంధిని
గావించసాగిరి. పోలీసు పెద్ద యుద్యోగి భార్య చెప్పినట్లు గాంధి
గావించెను. అది పోలీసు ఉద్యోగి ఇల్లగుటచే వారు లోనికి రాలే

అతడు గాంధిని మారువేషం వేయించి మూకకు తెలి
రక్షక భటులతో సాటి రక్షక భటులట్లు ప్రమాదం లేకుండా దాటిం

ఈ విధంగా మహా కల్లోల సమయంలో గాంధి జీవిత
ఉద్యోగి దంపతులు రక్షించిరి. వారిపై కేసు పెట్టుము మేము సాక్
దంపతులు ఎంత చెప్పినా నేను కేసు పెట్టనని దూరంగా తప్పుకొ

మహా కల్లోలం దాటి గాంధి దేశములో పడెను. దేశము
కంటికి రెప్పవలె కాపు గాయుచుండిరి. పోలీసధికారి గాంధిని తప్పిం
లేడు, ఇక్కడికి రాలేదు చూచుకొండని వారిని బిలిచి యిల్లు చూపి
తప్పుకుపోయినాడని వారు చిరాకు పడి యెవరి దారిన వారు
తన నివాసనమునకు వచ్చి ముందు సంగతి యోచించసాగెను. తో

రు వారి పనులకు వెళ్ళకుండ తగిన జీతము, మర్యాప చూపిన పత్తుమని
చెప్పించసాగెను.

సంఘబలము ముదిరినది. గాంధి నాయకత్వంలో తెల్లవారినెదిరించుటకు
గ్రహమును ప్రారంభించెను. సత్యాగ్రహమనగా సత్యము చాటి చెప్పుటకు
ంచిన సాత్విక వ్యతిరేక సమాధానము. సత్యాగ్రహోద్యమంలో భారతీయులు
వచ్చిన వారంపరు నిల్చిరి. వారు మాకు తగిన జీతమియ్యవలయును, శలవు
లుండవలయును, కాలనియమముతో పని గంటలు లెక్కగా చేయించవలెను,
పద్ధతికి మీరంగీకరించనిచో యిచటనే యుండి యెవరినీ రానీయము, మేము
.

మమ్ము నిర్బంధించి పని చేయించుకోలేరు. ఇది మా నిశ్చయమని
బైటాయించెను. వారంపరూ ఇది గాంధి ఉపదేశము, వీరిని శిక్షణలో పెట్టి
చేయించుకొందుమని ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిరి. గాంధి యనువాడు వీరిని
మార్గంలో పెట్టుచున్నాడు. పైకి వీరగుపించినా చేయించువాడు కూలీల
స్టరు ఈ సంఘమును స్థాపించి విప్లవం లేవదీసినాడని అతనిని అభియోగంలో
కించ బూనిరి. అతడు దాన్ని పట్టించుకొనకుండెను.

తెల్లవారి వర్ణద్వేషము

కార్యాంతరములో ప్రిటోరియానుండి జోహన్సుబర్గు వెళ్ళవలసి వుంది.
ధీ ప్రయాణమై బండికి వచ్చి మొదటి తరగతి టికెట్టుకొని బండిలో ఎక్కెను.
తన్ని చూచి నీవు నల్లవాడవు, మేముండే పెట్టె నీవు యెక్కరాదనిరి. అతడు
టికెట్టు చూపించెను.

టికెట్టుతో పనిలేదు, నీవు దిగిపొమ్మని గాంధిని బలవంతమ
పై చిరి. బండిని పట్టుకొని యెక్కజూడగా గార్డు ఈలవేసి బండిని ప
ఆ రాత్రివేళ అక్కడ ఉండుటకు దీపములు లేవు. యేవో గ్రుడ్డిదీపప
స్టేషను వదలిపెట్టెను.

ప్రిటోరియానుండి జోహాన్సుబర్గునకు గుఱ్ఱపుబళ్ళు మనుష
టకు వీలుగా నున్నవి. బాడుగకు తిరుగుచుండును. మన గాంధి వెంటనే
బండిలో కూర్చుండుటకు టికెట్టు కొని పైన ప్రయాణికులు కూర్చు
కూర్చుండెను.

ఇద్దరు తెల్లవారు ఆ గుఱ్ఱపు బగ్గిలో ప్రయాణము చెయ
ముందుగా ప్రయాణీకుల చోటులో కూర్చున్న గాంధీని నీవు క్రింద క
వలెను, మా ప్రక్క నీవు గూర్చుండ తగవనిరి. నేను టికెట్టు కొన్నాను,
లకు గూర్చుండరాదని ప్రశ్నించెను. నీవు నల్లవాడవు, మాకన్నా తక్కు
పాదముల వద్ద గూర్చుండుమనెను.

దానికాతడు సమ్మతింపక యట్లే యుండెను. అందులో నొకడ
చెంపపై కొట్టెను. అతడు వారిని సైరించి యూరకొనెను. ఈ
ప్రముఖుడాంగ్లేయుడు యిట్లు వర్ణించెను.

ఒకనాటి రాత్రివేళ పరమోత్తముడగు భారతీయుని చెంపపై
దోషము భారతదేశములో నూటయేబదియేండ్లు పరిపాలించిన బ్రిటిషు
మును వ్రేళ్ళతో పెకిలించి వేసింది. సాధువులను బంధించిన దుర్మార్గము
పదా అని వ్రాసెను.

నాటి పరాభవమే సత్యాగ్రహముగా మారెను. ఇవన్నీ వంటబట్టిన గాంధీ యీ జాతిద్వేషము తగ్గించవలయునని పట్టుదల బూనెను. అచట తోటి భారతీయులను బాధించుచున్న వీరి విషయము శాంతముగా సహాయ నిరాకరణము సత్యాగ్రహమును పుచ్చుకొని ప్రలోబలముతో ఆయుధములు, హత్యలులేని యుద్ధము గావించవలయునని తలంచెను.

తరువాత వారిబాధలు సహింపక సత్యాగ్రహోద్యమముతో ప్రభుత్వం తమపై దయలేకుండా తమ జాతీయుల కుపతరము చేయనెంచుటకు శాసనములు గావింపగా శాసనధిక్కారముగా యుద్యమము నడుప నడుముగట్టెను.

జాతిద్వేషము చూపు యీ శాసనములు తగ్గించకున్న మేము భారతీయుల మెవరమూ మీకు సాయపడము. మాకు మీతోపాటు సమాన హక్కులు కావలయును. మీ యెక్కువ తక్కువ యేమున్నదని శాసనము నెదరించి యెక్కడికక్కడ పనులు, ఉద్యోగములు సమస్తము మానివైచిరి, యెక్కడా గాలి కదలలేదు. యెవరూ మాట్లాడలేదు. అక్కడ తెల్లదొరలకు యీ గాంధీచర్య వింతగా వుంది. యెంతవరకు నడుపునో జూతమని యూరకుండిరి. దక్షిణాఫ్రికా ప్రభుత్వము గాంధీని దేశద్రోహిగా నిర్ణయించి బంధించింది. అతనికి కఠినకారగార శిక్ష విధించింది.

ప్రిటోరియా జైలులో బంధించిరి. పిమ్మట జట్టులు జట్టుగా శాసన ధిక్కారము చేయుచు గాంధీ యడుగుజాడలలో నడచుచూ ప్రజలందరూ జైళ్ళలో నిండిపోయిరి. వారినిచూచి యీ జనప్రవాహమును యెంతకాలము పోషింతుమని ప్రభుత్వము మధ్యమార్గము అవలంభించింది. గాంధీని విడుదలచేసిరి. ప్రజలను

విడిచిపెట్టిరి. ఈ శాసనధిక్కారము విషయము బ్రిటిషు పార్లమెంట
వచ్చింది.

ఆ సంఘమునకు చెందినవారితోను గాంధీతోను రా
సాగించిరి. నేటాల్ యిండియన్ కాంగ్రెసు అను పేరుతో ఈ స
మము నడిచింది. అప్పుడు రౌండు టేబిల్ కాన్ఫరెన్సు సిద్ధముచేసిరి.
నిధ్యము వహించిన పెద్దలు ప్రభుత్వ సంబంధమగు పెద్దలు సవిశే
షేయసాగిరి. దక్షిణాఫ్రికా దేశములో నివాసమున్న భారతీయునకు
సమగ్రప్రతిపత్తి యీయవలయును. వారిని నిందించుట యవమాని
కుండవలెను.

ఫలహారశాలలందుగాని, యితరప్రదేశములందుగాని,
లందుగాని, న్యాయస్థానాలలోగాని యే మాత్రము అమర్యాద చూప
సమాన హక్కుగలవారుగా గుర్తించి గౌరవించవలయును. దీనికి
నడచినవారిని న్యాయస్థానము దండించగలదు.

యీ షరతుల కంగీకరించి సమానప్రతిపత్తి దక్షిణాఫ్రిక
కీయబడింది. ఈ సమాన ప్రతిపత్తి బలము యెన్నికలలో పోటీచేయ
మున్నచో మంత్రాంగము నడుపు మంత్రిపదవులందుట విద్యనుబట్టి
గమునైనా చేయనెంచగా పొందుట యివియన్నియు సమాన ప్రతిప
షరతులు.

ఇవి యెల్లరామోదించవలెనని పార్లమెంటులో తీర్మానము
దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి పంపబడింది. నాటినుండి గాంధీ ప్రభా
విచక్షణ చాలవరకు తగ్గిపోయింది. ఈ విధంగా గాంధీమహాత్ముడు

చర్యమ రథసారథ్యము వహించి జయమును సంపాదించి స్థిరముగుకీర్తిగడించెను.

గాంధీ స్వదేశమునకు వచ్చుట-కాంగ్రెసు సంస్థ

ఈ విధంగా దక్షిణాఫ్రికా భారతీయులకు శ్వేతజాతివారితో సమానముగా హక్కులను మానప్రాణములనొడ్డి గాంధీ సంపాదంచెను. పిమ్మట కొనాన ళ్ళటనుండి తరువాత స్వదేశమునకు తిరిగిరావలయునను సంకల్పము కలిగింది. అతడు దక్షిణాఫ్రికాలో నున్నప్పుడే తనపనులు తాను చేసుకొనుటకు అలవాటు పడిపోయెను.

అచటవారెవ్వరూ నల్లజాతికి క్షురకర్మలు చేయకపోవుట బట్టలుతకక పోవుటయు జరుగుటచే తానే క్షురకర్మను చేసుకొనుటకు బట్టలుతుకుటకు వాటిని యిస్త్రీ చేసుకొనుటకు క్రమముగా అలవాటుపరచుకొనెను.

బట్టలనుండి పిండిరాలునట్లు గంజికూడ యిస్త్రీబట్టలనుండి కొన్నాళ్ళు పడినట్లు తరువాత సాపుచేయువచ్చినట్లు యాతడే చెప్పుకొనెను. ఇంతకన్నా చిత్ర మగు విషయమొకటిగలదు. ఆ దేశములో గాంధీయున్న కాలములో భార్యగర్భవతియై ప్రసవవేదనలు పడుచుండెను. అచటివారు తెల్లవారు మంత్రసానులువారెవరూ జాతివైరముతో పురుడుపోయుటకు రమ్మన్నా రాలేదు. చివరకు పూర్వము తానుచూచిన ప్రసూతిశాస్త్రమును గుర్తుంచుకొని తనభార్యకు స్వయముగా పురుడు గావించపోసెను.

ఎన్ని విధములైనను కష్టములు సహించు స్వభావముతో రామమంత్ర ధ్యానముతో పరమేశ్వరునియందు గాఢ విశ్వాసంతో తాను ముందుకు నడక

సాగించువాడు, లేకున్న మానవ సేవ మాధవ సేవగా భావించి
నిలబడి సంపాదింపలేడు, ఆత్మబలం ప్రధానంగా దాని ప్ర
సాగించబడ్డాడు. అంతరాత్మ ప్రోత్సాహంలో యెట్టినటిమైన కార్య
దుముకువాడు.

ఒకానొక సమయంలో గాంధీ హృదయంలోని రా
పరీక్షలో నిలబెట్టి సంతోషం కల్గించెను. గాంధీ కుమారుడు విష
జ్వరములోబడి కృశించుచుండెను. గాంధీకి యింగ్లీషు వైద్యమ
లేదు. ఇంజక్షన్ ఆపరేషనులన్న మోజు తక్కువ. ప్రకృతి వై
సముగా గమనించువాడు కూన్హే వైద్య శిఖామణి వ్రాసిన తొట్టిసీళ్ళ
యెక్కువ ప్రాధాన్యము యిచ్చువాడు. రోగము పెరుగుటకు కా
మగు నాహారమని యనును, ఆహార నియమము పాటించి సాత్వికా
రోగములు రానేరవని ప్రజలారోగ్యముగా నుందురని యాతని న

మసాలదినుసులు, పోపులు, వేడి చేయు పదార్థములు
పదార్థములతో రోగములు వచ్చునని నమ్మెడి స్వభావమువాడు. ఆ
మమును బాగుగా పాటించువాడు. అదికాక బ్రహ్మచర్య దీక్ష దీర్ఘా
శాస్త్రములు చెప్పుటచే భార్యతో మనం ఇక్కడ స్నేహితులుగా స
మసలుదము. కామవాంఛ వదులుదమని చెప్పి ఆమె సమ్మతితో
ములలో నుండెను.

కుమారుడు సన్నిపాత స్థితిలో నుండి హెచ్చుగా జ్వ
పడుచు చావుబ్రతుకులలోనున్న సమయమునందు శ్రీరాముని

ముంచుకొని యింగ్లీషు వైద్యము చేయించదలపెట్టలేదు. కూనే మహాశయుని జల చికిత్స చేయనెంచెను. భార్య విచారించుచున్న లెక్క పెట్టలేదు. ఇంత ముమ్మరముగా జ్వరములో బడియున్నా బాలుని తొట్టినీళ్ళలో కూర్చుండబెట్టి యావైద్యము చేయసాగెను. ఇంత జ్వరములో నీళ్ళలో పిల్లవానిని కూర్చుండ బెట్టుదురా? యని మొత్తుకొన్నను వినలేదు. మనస్సు స్థిమితముగా నుంచుకొను టకు రాత్రి తొమ్మిది గంటలకు బాలునికి వైద్యము తొట్టినీళ్ళద్వారా చేసి దూర ముగా పోయెను. ఒంటరిపాటుగా కూర్చుండి రాముని స్మరించుచూ యిట్లను కొనెను రామా! రంభ నన్ను విచారసమయములందు, భయసమయములందు నిన్ను తలచుకొమ్మన్నది నాటినుండి నిన్ను తలచుకొని నాజీవితమును సాగించు చున్నాను. గర్భవాసపు తీపి వదలలేను, నిన్ను మరువలేను నీయందే నమ్మక ముంచుకొని నా బాలునకు సన్నిపాత రోగికి ప్రకృతి చికిత్స చేసియున్నాను భారము నీ మీదనే యుంచినాననెను.

చాలసేపు విచారములోనుండి యింటికి పోవుసరికి బాలుడు మృత్యువు వాత పడునని గుండెలు దడదడ కొట్టుకొని బాధించుచుండెను, అంతరాత్మ నీ బాలునకు ప్రమాదమురాదు. సుఖముగా నుండును భయపడవలదని ప్రబోధించు చుండెను. ఇట్టి సందిగ్ధావస్థయందు గాంధీ నిలిచి యింటికి పోక తప్పదని యను కొని యింటి సమీపమునకు వచ్చెను. పిల్లవాడు చనిపోయిన గోల వినిపించును గదా! దూరముగానుండి వినుచుండెను. గోలలేదు మెల్లమెల్లగా నడుగులు వేయుచు ముందుకుపోయెను. ఇంటిలోనివారు సందడిలేకుండా యున్నారు, ఇదేమి యని తనలో తాను సందేహించుచు తలుపు త్రోసెను.

గడియ వేయని తలుపులు త్రోసుకొని లోపలకు రాగా రో
బాధపడుచుండు పిల్లవాడు జ్వరము తగ్గి కూర్చుండి "నాన్నా వచ్చినావ
పలుకరించెను. పరమానందమంది తన బాలునకు రోగము మళ్ళినది రో
వానివలె కులాసాగా యున్నాడు. జ్వరము దిగిపోయినది ఇదియంతయు
మనియు, శ్రీరాముని దయగాని మరొకటి కాదని యాతనికి సమస్కరించె

ఇటువంటి దృఢ దీక్షాపరుడు గాంధీ మహాత్ముడు. తాను స
పలుకును. పరులను నిందించడు దురభ్యాసములకు లొంగడు ధర్మము
నాడడు ఎంత కష్టకాలమందైనను తన దీక్షను వదలడు అతడు నిత్యము
తను పారాయణము సేయుచుండును. అందులో వివరించబడిన ధర్మ
తు. చ. తప్పకుండా జీవితములో నమలులో బెట్టును. తన కపకారము చే
కైనను ప్రత్యుపకారము చేయువాడు దైవమును సత్యమును నమ్మియ
మరణమన్న రవ్వంతయు భయములేకుండా సంచరించెడి స్వార్థత్యాగి.

ఇట్టి మహనీయుడు మరల భారతదేశమునకు తిరిగివచ్చెను.
దేశమే కాక విదేశములు కూడా గాంధీ తత్త్వమును దృఢదీక్ష సత్య క
రాజకీయ చతురతను కార్యనిర్వాహక శక్తిని పలు విధముల పత్రికా ము
పొగడజొచ్చిరి. మహా నరకకూపముగా యున్న యా విదేశములో పాదప
యట నిలబడి జాతి విరోధముతో వారు పెట్టు బాధలను సహించి సత్యా
ముతో జైళ్ళలో బాధపడి చివరకు ప్రజా సహకార బలముతో ప్రభుత్వ
ధిక్కరించి శాసనములు మార్పించి సెహబాసనునట్లు సమాన ప్రతిపత్తి గడిం

కర్మవీరుడై కత్తి కట్టి లేకుండా యుద్ధము లేకుండా తన బలమును తనవైపు త్రిప్పుకొని దైవమే సత్యమని యందు దైవ బలముందని విశ్వసించి తన లాభములు వదలి యంతపని గావించిన మహామహుడు మహాత్మాగాంధీ యయ్యెను. ప్రపంచమున కాదర్శపురుషుడై నిలబడెను. అతడు భారతదేశము తిరిగి వచ్చుటచే భారతీయులు కొండనెక్కిరి.

అతడు స్వదేశమున మరలివచ్చునప్పటికి కాంగ్రెస్ సంస్థ లోకమాన్య బాలగంగాధర తిలక్ చేతిలో నున్నది. అందులో రెండు పక్షములు, దక్షిణ పక్షము వామపక్షము తిలకు మహాశయుడు దక్షిణపక్షమువాడు అనగా బ్రిటిషు వారి పొత్తులేకుండా స్వతంత్రము సంపాదించవలెను. వారికి వ్యతిరేకముగా శాసనములను ధిక్కరించవలయును, వారికేవిధమగు సహాయము చేయకుండ యుద్యోగము వదలవలయును, బ్రిటిష్‌వారి వస్తువులు వాడకము మాని స్వదేశం లోని వస్తువులకు ప్రాధాన్య మియ్యవలెనని యాతనిలోని మూలసూత్రములు.

వామపక్షము వారిలో మహారాష్ట్ర దేశీయుడే యైన గోపాలకృష్ణ గోఖలే ముఖ్యుడు. కాంగ్రెసులోని వారిని తన పక్షమున దక్షిణ పక్షమంత బలము లేకున్నను యెక్కువగా యుంచుకొని యిట్లు వాదించును. ప్రభుత్వము వారు బలవంతులై యున్నారు. వైరముపడి మనము లొంగదీయలేము. ధనబల మున్నది, సైనికబలమున్నది, ప్రపంచ వ్యాప్తమగు రాజ్యమున్నది! మనమొక లెక్క. మనమందులకు వ్యతిరేకంగానుండుట మంచిదికాదు! ప్రభుత్వంలో కలసి ప్రభుత్వంలో నుండి యెన్నికలలో స్థానం సంపాదించి రాజ్యమును లొంగదీయు టకు సాధనములు వెదకవలెను.

బయటనున్నచో మనకు విలువుండదు స్వరాజ్యమును మనవ కోరుచున్నాం విధానములు మాత్రం మనలో బేధంగా నున్నవి, మా వ మీరనుసరించుడని వాదించువారు. తిలకు మహాశయుడు మహామేధావి. క రథమును జాగ్రత్తగా లాగుచుండెను. ఆయనవద్దనున్న శక్తియుక్తులు త్వంనుగూడ గడగడలాడించు చుండెడివి.

ఆయన సమీపమునకువచ్చి స్వరాజ్య సంపాదనమునకు మా కావలయునన్న వారితో నాతడిట్లనెను. మీరేమార్గమున నడిచిన స్వ వచ్చునో యామార్గమున నడువుడు విప్లవవాదులకు విప్లవం ప్రోత్సహి వస్తుబహిష్కరణ వాదులకు వస్తుబహిష్కారం చెప్పును. సౌమ్యవా సౌమ్యవిధానం చెప్పును.

తాను తన మార్గంలోనుండి ప్రభుత్వ శాసనాలలోని లోపాలు నించి వాటి నాలోపముల ననుసరించి వ్యతిరేకించ యుద్యమములు నడపగల నీయుడు.

మహారాష్ట్రంలో గణపతిభక్తి యెక్కువ! వారు గణపతి నవర మహోత్సవములు గావించెదరు! మహారాష్ట్రమంతయు కోలాహలంగా య కాలమంతయు మారుమ్రోగుచుండును! బాలగంగాధరుడా యుత్సవాలను కీయపరంగా మలచి ప్రభుత్వంవారికి పెద్ద సంకటముతెచ్చి తిరుగుబాట వచ్చునట్లు చేయగా ప్రభుత్వమాయనను మాండలే కోటలో శిక్ష ననుః ఖైదీగా నుంచిరి.

ఆయన నిర్విచారము నందుండి భగవద్గీతకు మంచి వ్యాఖ్యానం చేసెను! ఇప్పటికీ తిలకుగారి గీతయన్న విద్యావంతులు సొంతంగా చదివెదరు.

ఇట్లు జైలులో కృశించిన బాలగంగాధర తిలకునకు శరీరమున వ్యాధి జన్మించెను! అతనికి జైలుశిక్ష తప్పించి విడుదల చేసిరి! స్వదేశానికి వచ్చిన కొంత కాలానికి తిలకు మహాశయుడు మరణించెను. ఆయన కొద్దికాలానికి మరణించు ననగా గాంధి స్వదేశానికి వచ్చెను! గాంధి కాంగ్రెసులో పాదము పెట్టి మహనీయుడైన గోఖలేకు ముఖ్య శిష్యుడయ్యెను.

గోఖలేవద్ద శిష్యరికం జాగ్రత్తగా చేయుచు, రాజకీయాలలో మెలకువలు గ్రహించుచు, తానొక సభ్యుని మాత్రముగా నుండి తిరుగుచుండెను. దేశీయ విషయము, తెల్లవారి పరిపాలన, దేశంలోని సంస్థానాలు, జమీందారీలు, జాగీర్దారులు చాలా వుండి ఇంగ్లీషు ప్రభుత్వానికి కప్పములు చెల్లించుచూ స్వార్థపరులై తిరుగుచుండుటయు, హిందూ మహమ్మదీయ కలహాలు, క్రైస్తవ ప్రచార విదేశీ సంఘములు నానా విధాలుగా నున్న వాటి నాకళింపు జేసుకొనుచుండెను.

పరమేశ్వరు డెవరి నేకార్యములందు నియోగించి యోగము వ్రాసి యుంచెనో వారలా యోగము ననుసరించి యందులో ప్రవేశించి యా కార్యరంగాలను నిర్వహింతురు. యింగ్లీషు ప్రభుత్వము మన దేశము నుండి ధనము నెట్లు కోట్లాదిగా పట్టుకొని పోవుచున్నారో దాని నెట్లరికట్టవలయునో యోచించ సాగెను.

ప్రభుత్వంలో ముఖ్యమగు పదవులను ఇంగ్లీషు వారాక్రమి
మిగుల్చుకొని ఖర్చులన్నియు తాము భారతదేశ ప్రభుత్వంపై రుద్ది
పెంచుట గమనించుచుండెను.

కాంగ్రెసు సభలకు తాను హాజరగుచుండెడివాడు! వారు
నాలు చూచుచుండు వాడు! వారిలో వారికి తీర్మానాల పట్ల వ్యతిరేకత
సవరించి తీర్మానాలను సమ్మతింపజేయువాడు. వారినందరను యేక
బెట్టు మార్గ మాలోచించుచుండువాడు. కాంగ్రెసు ప్రతిష్ట దేశ దేశమ
సాగించవలయునని మార్గాలు వెదకుచుండువాడు.

క్రమంగా నాతడందులో నుండు విషయాలను, దేశ విషయా
చెను! కొంత కాలానికి గోపాలకృష్ణ గోఖలే మరణించెను! కాంగ్రె
పెద్ద వారలుండిరి. వారంపరూ మిక్కిలిగా ననుభవం పొందిన గాంధీని
వహించమన్న యుద్దేశమును ప్రకటించిరి. గాంధీ తాను నాయకత్వం వ
సమ్మతించినను కాంగ్రెసును దిద్ది తీర్చనెంచెను. కాంగ్రెసులో నున్న
కార్య నిర్వాహక సంఘ సభ్యత్వ మొసంగి యొక ముఖ్య సంఘ
ముందేర్పాటు చేసెను. సాధారణ సభ్యులను పావలా చందాదారుల
పెద్ద మొత్తములిచ్చు వారందరు ఇందులో నుండిరి.

ఈ సభ్యులనుండి కార్య నిర్వాహక సంఘ సభ్యులను ఎన్ని
సధ్యక్ష స్థానమున కందుండి వారల ఎన్నుకొన్న వ్యక్తిని యందు
గావించజేసెను. కాంగ్రెసు పీఠాధ్యక్షుని కాలం సంవత్సరానికి తక్కు
వారెన్నుకొనుటనుబట్టి ప్రసిడెంటును నిలిపెదరు. రాను రాను కాంగ్రెసు

చేయుచు సంవత్సరాని కొకసారి జాతీయ కాంగ్రెసు సమావేశం కోరిన రాష్ట్రము లలో ఐదు రోజులు జరుగునట్లేర్పరచెను.

కాంగ్రెసులో దక్షిణ భారతము వారు, యుత్తర భారతము వారని రెండు తెగలుగా నుండియున్న విధానాలు మార్చి సమర్థులగు వారెవరైనాసరే తగు స్థాన మిచ్చి, వారిచే దేశ సేవలను చేయించుచుండెను.

తాను మాత్రం పావలా సభ్యత్వం లేని నాయకత్వంతో కాంగ్రెసు రథ మును నడుపుచుండెను! సంఘంలో తీర్మానాలు పెట్టించి యా తీర్మానం నమలు పరచుటాతని ముఖ్య కర్తవ్యము.

అతడు ముఖ్యంగా విదేశ వస్త్ర బహిష్కారం, ఖద్దరు వస్త్ర ప్రచారం ముందు కాంగ్రెసులో తీర్మానం గావింపజేసెను. ఖద్దరు వస్త్రాలు ధరించుటలో జాతీయ లాభములను వివరించుటకు వలంటీర్లకు కాంగ్రెసు ప్రచారకులను నియ మించెను.

గాంధీగారు ఖద్దరు ప్రచారం తీర్మానించిన తరువాత ఒక రాటము గొని ప్రతిదినం నూలు తీయుట నిత్యకృత్యములలో నొకటిగా తానేర్పాటు చేసుకొని సాగించుచుండెను. గాంధీ ఖద్దరు నూలు వడకుటకు ప్రారంభించగానే క్రమంగా దేశమందంతటను పల్లె మొదలు పట్టణవాసుల వరకు ఖద్దరునకు ప్రాముఖ్యమిచ్చి దారము తీయుచు, వస్త్రములు నేయించుచు వాటిని ధరించ మొదలుపెట్టిరి! రాను రాను మిల్లు బట్టలు, విదేశ వస్త్రములు, మల్లు, సైను ఇతర రకములున్న దుకాణా లలో ఖర్చుతగ్గి నిలువలుండి బేరాలు లేకుండ పోయెను.

ఇంగ్లీషు వారికి గాంధీ ఖద్దరు విధానం కొంత హాస్యంగా నున్నా దూర ముగా నాలోచించగా తమ రాబడికి పెద్ద దెబ్బగా తెలిసికొనగల్గిరి! ఈ ఖద్దరు ప్రచా

పములోని లాభ రహస్యం పెద్ద పెద్ద విజ్ఞానవంతులు లెక్కకట్టసాగిరి! బట్ట నూలుతో తయారు చేయుచురు. ఇంగ్లీషు వారు పొందిన కోట్లాది లాభ మిందులో నెట్లుండెనో మనము వినవలయును!

మన దేశంలో ప్రత్తిపంట మెరక నేలలో విస్తారంగా నుండెడిది గద ఆ ప్రత్తిని ఉపయోగించువారు దేశంలో చాల తక్కువ అనగా పరుపులకు దిండ్ల ఎక్కువ వాడినను కోట్లాది విలువగల సరుకు నిలవ యుండెడిది.

ఇంగ్లీషు వారికి నావికా వ్యాపారములు హెచ్చు. వారి యోడల మీ ఇంగ్లాండునుండి సరకులు తయారైనవి, భారతదేశంలో దిగుమతి గావింప వచ్చుచుండెడివి. ఇక్కడ దిగుమతియగు సరకులు రేవులలో దింపివై చిన్న నావలు తిరిగిపోవలసి యున్నవి. ఆ నావలకు తిరుగు ప్రయాణమునకు ఆయి ఖర్చు యెక్కువై లాభము లేకుండా యుండుటాలోచించి తెల్లదొరలు మం యుపాయము పన్నిరి.

మనదేశంలో పండిన ముడిప్రత్తిని యెక్కువగా ఖర్చు జరుగుట లేద గ్రహించినారు. వారు ఈ ప్రత్తిని మిగుల చౌక ధరలకు ఏజంట్లద్వారా కొన సాగిరి. మనవారు వస్తువు విడువల ప్రధానము గావించిరి, కాని వర్తక రహస్య మెరుగరు. ఎవరో యొకరి కొన మన పంటకు విలువ వచ్చినదని దానిని ఏజంట్ల లాభము చూచుకొని కొనగా వారికమ్మసాగిరి. ప్రత్తినంతయు బొంబాయి రేవు నకు జేర్పించి యా యోడలమీద దానిని ఇంగ్లాండు దేశమునకు గొనిపోవుచుండిరి. ఆ దేశములలో బట్టల మిల్లులకు ప్రసిద్ధి గాంచిన లాంకషైరు, మాంచెస్టరు మొద లగు ప్రదేశములకు జేర్చసాగిరి.

వారా ప్రత్తిం తము మిల్లులకు ఎగు కల్పించుయు యుండుంటే, నాణ్య మైనవస్త్రములను తయారుచేయుటకు వాటిని బేళ్లుకట్టి హిందూదేశము లోనికి వర్తకులకు సమస్త లాభములతో విక్రయించు చుండిరి. వారు యీ ప్రత్తిని కొని, దానిని మార్చి విక్రయించు వస్తువులలో లాభము రెండు రూపాయిలకు కొన్న సరుకుపై పండ్రెండు రూపాయిలు లాభము గడించుచుండిరి. ఇట్టిప్రతి సంవత్సరము ప్రత్తికొను గొలుమీద వారు నగాబదియేబది కోట్లరూపాయలు లాభ ముగడించుట తమదేశమునకు లాభమందించుటయు జరుగుచుండెను.

ఈ విధమగు వర్తకముతో డెబ్బది యెనుబది సంవత్సరములు కోట్లాది రూపాయలు యింగ్లాండుకు ప్రవాహముగా పోవుచుండెను. ఇందులోని రహస్య మెవరికినీ తెలియబడలేదు. క్రమముగా గాంధీ ఖద్దరు ప్రచారమని పిచ్చి ధోరణిలో నున్నాడు. యిందులో యేమి లాభము యెందులకని ముందు నిరసించసాగిరి. కాని రాను రాను బుద్ధిమంతులు దూరదృష్టిని పరికించి చూడగా నిందులోని రహ స్యము వ్యాపారవు గుట్టు బయటకులాగిరి.

వారు యిట్లు ఖద్దరు ప్రచారములోని లాభములను విడదీపి చూచిరి. ప్రత్తి పండించు వ్యవసాయదారుడన్నాడను కోండి. వాడిది మణుగు ప్రత్తిని విక్రయించినాడనుకోండి! మణుగు నాలుగు రూపాయలకు కొన్నారు. యీ నాల్గ రైతునకు చెందినవి దాన్ని మరల ప్రత్తి వాన్నమునకు పట్టించి గింజలు తీయు వారలకు వీశ ఒక్కటికి కొంత సొమ్ము ముట్టును, పిదప ఈ ప్రత్తిని యేకులు చేయువారలకు కొంత సొమ్ము ముట్టును! ఆ పిదప నూలు తీయువారలు స్త్రీ పురు షాదులు ఎవరైన తీరిక సమయములందుగాని నిత్యముగా గాని దారము తీసిన వీశకింతయని వారలకు ముట్టును. ఆ దారము మగ్గముపై నెక్కించి రకరకములగు

వస్త్రములు తయారుచేయు వారలకు తయారు కూలీ స్వరూపముకింతయని ముట్టును.

పిదప వస్త్రములను దుకాణములలో పెట్టి సాలెవారి వద్ద కొన్నవి విక్ర యించగా లాభమా వర్తకులకు వచ్చును. మన ప్రత్తిపై మనకు యింతగా లాభము నిరుద్యోగ సమస్య లేకుండా వచ్చుటచే యా లాభమును ఇన్ని లెక్కలు గట్టి ఖద్దరు ప్రచారము గాంధీ ముఖ్యముగా నెన్నుకొనెను. ఈ లాభములో కృషి వలన యెందరకు చెందుతున్నదో చూచితిరా!

రైతుకు లాభము, ప్రత్తి పట్టినవారికి లాభము, ఏకులు తయారుచేసిన వారికి లాభము, వడికినవారికి లాభము, మగ్గములోన కెక్కించి నేసినవారికి లాభము, వర్తకములోని వస్త్రముల విక్రయదారులకు లాభము యిందరకు పని చెప్పి యెంతో కొంత విలాసముగా వృధా కాలము పోకుండా బ్రతుకుటకు ధన మందునట్లు చేయుటయే యిందు ముఖ్యోద్దేశ్యము! దీనితో నిరుద్యోగ సమస్య యెంతో కొంత చల్లారును. అందుచే ఖద్దరు ధారణమును ముఖ్యమని తీర్మానించి దేశములో నిల్పెను.

దీనితో గాంధీలోని మితజీవన విధానము సర్వసమత్వ వస్త్రధారణము దేశీయ వస్తు గ్రహణము విదేశీ వస్తు నిరసనమును మోసకాంద్ర దురుపాయ ముల విధానము. సర్వజనులకు సంతోష మార్గము రాను రాను వెల్లడియైనది. ఇట్లు గాంధీ కాంగ్రెసును చేపట్టి దానిని పటిష్టము గావించుచు దేశీయ లాభము లను గుర్తించుచు పరిపాలనము నుండి విముక్తి ఎట్లాయని దానికి తగిన విధాన ములు యోచించుచుండెను. ఇప్పుడు దేశములో రాజకీయ చైతన్యము బిగించ మొదలిడినది. తెల్లవారన్న నౌకరకమగు నసహ్యాము బయలుదేరినది.

దేశీయ సంస్థలలో కాంగ్రెసు గొప్పదియై యుండెను, ప్రతి సంవత్స రము చందాల మూలంగా కోట్లు రాజడియుండి దానిని నిలువచేయసాగిరి! ఆదాయ వ్యయములు జాగ్రత్తగా పరిశీలింపబడుచుండెడివి. ఒక్కపైసకూడా తేడాలేకుండా గాంధీ కాంగ్రెసు ధనమును భద్ర మార్గం చూచుచుండెను. కాంగ్రెసునుండి వివిధ శాఖలు విడదీసెను! గ్రామ కాంగ్రెసు సంఘం, తాలూకా కాంగ్రెసు, జిల్లా కాంగ్రెసు సంఘం, రాష్ట్ర కాంగ్రెసు సంఘం, అఖిలభారత కాంగ్రెసు సంఘంగా పల్లెనుండి యావద్భారత దేశమునకు సంఘముల నిల్పెను.

మొత్తం సంఘములనుండి వారి ఖర్చులకు కొంత నిలువ యుంచుకొని మిగిలినది పై సంఘములకు పంపి చివరకు మొత్తమంతయు నఖిలభారత జాతీయ కాంగ్రెసునకు జమకట్టబడుచుండెడిది, ఇది మహా సంస్థగా గాంధీ చేతులలో తీర్చి దిద్దబడుచుండగా ఇంగ్లీషువారికిది చూచి కన్నెఱ్ఱగా నుండెను బానిసలుగా నున్న ఈ హైందువులుకూడా సంఘములు సంస్థను నాయకత్వం ప్రభుత్వ వ్యతిరేక విధానములు ఇన్ని మార్గములుగా ముందునకు వచ్చుచున్నారే వీరిని ఎట్లు మార్చ వలయును ? యే చర్యలు గావించి వీరిని వంచించు మాయని చింతించసాగిరి.

దేశంలో ప్రభుత్వమన్న యొక నిరసన లేచినది. గాంధీతో వల్లభాయి పటేలు, రాజేంద్రబాబు, పట్టాభి సీతారామయ్య, మోతీలాల్ నెహ్రూ మొదలగు హేమా హేమీలు కార్య నిర్వాహక వర్గంలోను న్యాయశాస్త్ర విషయములలో భవిష్యత్కార్యాచరణంలోను తోడుగా నుండిరి. ఆయన కాశ్రమ జీవనం మిక్కిలి ఇష్టం. దక్షిణాఫ్రికాలోని టాల్‌స్టాయి ఆశ్రమంతో సంబంధముంచుకొని దాని నాదర్శంగా చూచుకొనుచు టాల్‌స్టాయి, యేసుక్రీస్తు వీరి నడకలలోని మర్మములు

గ్రహించి యందు తన సత్యమార్గమును జోడించి భగవద్గీతలోని కర్మవీర మార్గమునవే నడచుచుండెను.

ప్రభుత్వమునకు యీ సంస్థ దేశద్రోహ సంస్థగా నిర్ణయించనెంచిరి! ఎక్కడ సభలు, సమావేశములు జరిగినను గూఢచారులను పంపి సభా విషయములను, మాట్లాడినవారిని, తీర్మానములను వ్రాయింపజేసి తగు చర్యలు తీసుకొనుటకు యత్నంలో నుండిరి. ప్రభుత్వమున్న విషయం గాంధీయు నాతని యనుచరులు గ్రహింపకపోలేదు, వారన్నిటికి సిద్ధపడియున్నారు. గవర్నమెంటు ముందు నూట నలుబది నాలుగు సెక్షను సభలు జరుగుచోట సభికులు చేరినచోట నాయకులున్నచోట పెట్టసాగిరి, నలుగురు మాట్లాడిన యీ సెక్షనే పెట్టువారు.

జాతీయ కాంగ్రెసును అక్రమసంస్థగా నిర్ణయించి యిట్లు చేయుచున్న దానిచర్యలను ఖండింపజూచిన ప్రభుత్వంపై తిరుగుబాటు యత్నంలో కాంగ్రెసు నిలబడింది. ముందు దీని నాయకుడగు గాంధీని అరెస్టుచేసి విచారణ జరిపి జైలుకు పంపిన కొంత కల్లోలము తగ్గునని భావించి యొకనాడు గాంధీకి వారంటు తెచ్చి అరెస్టుచేసి జైల్లోపెట్టిరి. ఆయనపై కేసు విచారణకు వచ్చింది. అలహాబాదు కోర్టులో విచారణకు హైకోర్టుకు గాంధీని గొనివచ్చిరి. గాంధీ వాగ్మూలము కోరెను.

ఆయన అంగవస్త్రముతో పైన కండువాతో పట్టు దీక్షాధారియై బోసులో నిలబడి ఇట్లు వాగ్మూలమిచ్చెను. నేను దేశమునకై పాటుపడుచున్నాను. దొంగతనముగాని, హత్యలుగాని గావించలేదు. నాదేశంలో బానిసత్వమును మాపి నా సోదరదేశీయులను స్వేచ్ఛగా నుంచుటయే నా యభిమతం. ఆ కార్యసాధనలోనే కాంగ్రెసువాదినై యున్నాను.

నన్ను నేరస్థునిగా భావించినచో కోర్టువారు నేరము గావించుచున్నారని భావింతును. దేశద్రోహ నేరము నాయందు మోపతగదు. ఇట్టి ప్రభుత్వములో యీ న్యాయాధికార పదవిలోనున్న తమరు దేశమునకు జరుగు అన్యాయాలు తి కించి వెంటనే గద్దెదిగి మాతో చేతులుకలిపి భారతమాత సంకెళ్ళు వీడచేయు ధర్మమని నా యభిమతము.

తరువాత గాంధీని నేరస్థునిగా కొన్ని సంవత్సరములపాటు జైలులో నుంచిరి. కాంగ్రెసు తన విధానములు మార్చుకొనకుండా సాగించుచుండెను గాంధీని జైలులో నుంచిన తరువాత దేశములో కాంగ్రెసును యింకా పటిష్ట చేయవలయుననియు స్వరాజ్యము సంపాదించవలయుననియు ప్రజలలో కోరిక పెరుగుచుండెను.

మూడువంతుల జనము ఖద్దరువస్త్రములు కట్టుకోసాగిరి. స్త్రీలు భు ములపై ఖద్దరు వస్త్రములు వేసుకొని యూరూరా తిరిగి విక్రయించసాగిరి.

ఖాదీభాండారముల సంఖ్య పెరిగింది. విదేశ వస్త్రములుకొని కట్టినవా వెలిగా కనుపించసాగిరి. వారంతరూ యీ ఖద్దరు ప్రచారముతో తమ విదేశీ వ ములు వదిలి స్వదేశీ వస్త్రములు ధరించి తిరుగుచూ మరియు సాగిరి, దేశవ తయు నొక క్రొత్త కళతో ప్రభుత్వము నెదిరించు సన్నాహముతో కళాశాలల పాఠశాలలలోని విద్యార్థులు ముందుకిదూకి కార్యరంగమున నిల్వజూచుచుండిరి.

హిందూ, మహమ్మదీయ సఖ్యత

భారతదేశంలో అనేకజాతులు మతములవారు నివసి
మహమ్మదీయులు, పంజాబీయులు, వంగదేశీయులు, మహారాష్ట్రిలు
తమిళులు, కన్నడిగులు, కేరళీయులు క్రైస్తవులు యింకా యితర
కలసియుండిరి.

బ్రిటిషువారి కాలములో మహమ్మదీయులకు మత విరోధ
సంస్కరణలు జరుపబడెను, వారందరూ యింత పటిష్టముగానున్న
చేతులు కలిపినచో తమకు కూడ బలము పెరుగునని భావించి వారిం

వారిలో మహమ్మదాలీ, షౌకతాలీ, మొదలగువారలు
గాంధీతో వారు సఖ్యము కుదుర్చుకొని బ్రిటిషువారి చర్యలను
మిక్కిలి ప్రోద్బలముగా కాంగ్రెసునందు జేరియుండిరి. వారిలో వారి
భారతదేశం పెద్ద వటవృక్షము. ఈ వృక్షమునకు అనేకశాఖలు గల
లపై యనేకరకములగు పక్షిసంతానము నివసించుచున్నది. మనమం
తీయులం. మనగడ్డపై యితరుల పెత్తనము పనికిరాదు. మనలో
బాటు చేసుకొనగలము. వీరి ప్రభుత్వంతో పనిలేదని సంఖ్యతచేసుక
సంపాదన గూర్చి యోచించసాగిరి.

మహమ్మదీయులను కలుపుకొని భారతీయులు సఖ్యముతో
త్వమును కూలద్రోయుట కాలోచించుచున్నారని యింగ్లాండులోని వ
తల తిరుగజొచ్చెను.

గాంధీ బందీయైనా కాంగ్రెసు బలము పుంజుకొనుచున్నదని యీర్ష
పెరుగుచున్నది. వీరిని లాఠీలతో కొట్టించి తుపాకులతో ప్రేలిపించి జైళ్ళ ప్రమ
జేసి బాధపెటినాగాని వీరు సామాన్యముగా వదలరని నిశ్చయించుకొనిరి.

పంజాబు హత్యలు - డయ్యరు దురాగతము

పంజాబు రాష్ట్రమునకు డయ్యరను దొర గవర్నరుగా ప్రభుత్వ మేర
రచింది. పంజాబీయులు తమకు ప్రభుత్వము మతవిషయములో ద్రోహము
నున్నవారని మనము మన మతమువార మాలోచించి ప్రభుత్వానికి తెలియపర
లని వారు నిర్ణయించిరి. ఒకనాడు జలియన్‌వాలాబాగు అను నొక ప్రదేశము
పంజాబీయులు స్త్రీ పురుష బాలవృద్ధాదులు సమావేశము నేర్పాటు చేసికొనిరి.
విషయము చర్చించుటకు కూడ నిర్ణయించుకొని యొకనాటి కాలమున సమావే
మయింది. ఆ ప్రదేశమున కొకవైపే మార్గమున్నది.

అది యిరుకుసందు. ప్రభుత్వమునకు ప్రతినిధి గవర్నరుగదా! వా
లోచించుటకు సమావేశమైరన్నది తిరుగుబాటు ధోరణిగా తమలో నిర్ణయిం
-కొనెను.

ఆ గవర్నరుపేరు డయ్యరు. అతడు సైనికాధికారముతో సైన్యమ
చుట్టునుబెట్టి తుపాకులతో నిర్దాక్షిణ్యముగా చంపించెను. వారు యెంతగోల ప
వారు వినిపించుకోలేదు! ఆడవారు పిల్లలు ఏమియు నెరుగనివారిని ఎక్క
పోనీయకుండా వధించి తన రాక్షసకృత్యమును. ప్రభుత్వవైఖరిని వెల్లడించెన

దీనితోనే కాంగ్రెసు బలపడి యింతవరకు వచ్చింది! దుర్మార్గవృత్తితో యింతమందిని పొట్టపెట్టుకున్న డయ్యరు చివరకు లండనులో కొన్నియేండ్లు జరిగిన పిదప శిక్కుజాతీయుని తుపాకిదెబ్బకు మరణించెను.

ఇన్ని కృత్యములు, దుష్టములుగా ప్రభుత్వము నడుపుచుండగా నడిపియుండగా దేశజనులలో శాంతి యెక్కడుండును. ఈ ప్రభుత్వము ఎన్నడు పోవునాయని అందరూ యెదురుచూచుచుండెను.

ఇన్నేళ్ళనుంచి పాతుకుపోయిన ప్రభుత్వము తేలికగా వదలిపోవునా? యెన్నాళ్ళో ఇట్లు జరిగిపోయిన పిదపనే విప్లవాగ్ని జ్వాలలు దేశము నలుమూలలా వ్యాపించాయి.

విప్లవాగ్నులు - భారతదేశము

జలియన్‌వాలాబాగు దురంతములు పంజాబీయుల గుండెల కంటిపోయినవి. కాంగ్రెసు విధానము సత్యాగ్రహము సహాయనిరాకరణము ఈ రెండు మార్గములలోనే యిమిడివుంది. ఇందు ప్రతీకారచర్య గనుపించుటలేదు. భారతీయులు కూడా విప్లవము లేవదీయగలవారనీ, పౌరుషవంతులనీ ప్రభుత్వానికి తెలియపరచవలెననీ వారి అభిప్రాయము. అందుచే తిరుగుబాటు ధోరణితో ఆయుధములతో పనిచేసి చూపించవలెను. ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి రహస్యసంఘము కూడ పనిచేయుచున్నదని తెలుపుటకు యత్నించిరి.

ఆ యత్నము పంజాబులో జరిగెను. భగత్‌సింగు, రాజగురు, శుకదేవు అనువారు యీ విప్లవ విధానములో నిలబడ్డ ఘనులు. వీరు సంఘబలమునకు తమ విధానములకు వలయు ధనము సేకరించ యత్నించిరి. కొందరు మహా

అరణ్యములలో పోవు రైళ్ళు బళ్ళనాపి ధనపు పెట్టెలను దింపి యీ పెట్టెలు బద్దలు కొట్టి ధనముగొని నిల్వచేయుచుండిరి. ఆ రకమువారు కొందరుండిరి. గవర్నరు జనరల్ బండిక్రింద ప్రమాదముచేని బాంబుపెట్టి తమ శక్తిని ప్రదర్శించుటలో పై ముగ్గురు నిలబడిరి! వారు యిట్లు తమ శక్తిని ప్రదర్శించిన పని రాజకీయముగా నేరమయి యుండెను.

వారిపై నేరము మోపి విచారణ జరిపి వారికి ఉరిశిక్ష వేసిరి! వారలకా శిక్ష తగదని దేశమునకై పోరాడుటకు నిల్చిన స్వార్థత్యాగులని గాంధీ కూడ తన వాదనను ప్రభుత్వమునకు తెలియజేసెను! యేమి చేసిన వారి కురిశిక్ష తప్పలేదు. విప్లవవీరుల ప్రమాదకరమైనపని దానిని సమర్థించరాదని శక్తియంతయు సాత్వికములో నున్నదన్న గాంధీ సిద్ధాంతము ప్రజలామోదించిరి.

సైగాను-గాంధీ ఆశ్రమ జీవితము

గాంధీ మహనీయునకు గ్రామోద్ధరణ కార్యక్రమం తన పథకంలో నొకటిగా నుంచుకొనెను. పల్లెటూళ్ళు భారతదేశమున కాటపట్టు గుండెకాయల వంటివి. ఏది వచ్చినను పల్లెసీమలనుండి రావలసినవే! . పాడిపంటలు పల్లెసీమలలో నుండి పట్టణములకు వచ్చునుగదా! పల్లె సౌభాగ్యం గాంధీకి మిక్కిలి హితవు. చక్కని గాలి మంచి వాతావరణం మితజీవనం యివన్నియు మహాత్మునకు మిక్కిలి యిష్టమగుటచే గ్రామోద్ధరణం చేయవలయునను యుద్దేశ్యము కలిగినది. దాని కనుగుణమగు గ్రామం యెన్నికొనెను.

అది సైగాన్ యను పల్లెటూరు. గాంధీ మహాత్ముడా యూరిలో నివాసము చేయ నిశ్చయించుకొనెను. ఇది భారతదేశంలో ప్రాకిపోయినది. ఈయన యెప్పుడు యిట్టి పనులే చేయునని కూడ నుండువారు విసుగుకొనిరి. ఆయన తన విధానం తనదేగాని దానిని మార్చబోవడు. వారంపరురిట్లనుకొన్నారు. ఇదెక్కడి పల్లెటూరు పట్టుమని యైదువందల జనాభాలేదు. ఎటు చూచిన పదిమైళ్ళు నడచినగాని రోడ్డు చేరలేము, మోకాలులోతు బురద, గాంధీ దేశమందరితో సంబంధం వున్నవాడు, ఆయనతో మాట్లాడుటకు యింతదూర మెవరు యెట్లా పోగలరు? ఇదెక్కడి కర్మయని భావించుచుండిరి.

ఆ పల్లెను వర్ణించలేము! విద్యావంతుడులేడు, పాఠశాలలేదు, నాగరికత కనుపించదు, పరిశుభ్రముగా నుండదు, ఉన్న చిన్నవీధులు మురికిమయం. వీధులలో పెంటకుప్పలు, కుండపెంకులు, గుడ్డపీలికలు చీకటిపడిన కటిక చీకటి. పలుకరించిన మాట్లారువాడులేడు! ఇంత పనికిరాని చోటులో తన మకామా! చిత్రమని దానిని మానుపించదలచిరి, అతడు తన ప్రణాళికను మార్చుకొను స్వభావమువాడు కాడు గదా!

ప్రభుత్వము గాంధీ బలం త్యాగమును పలుకుబడి నాయకత్వం గ్రహించినది. ఆయనకు వ్యతిరేకం చేసిన దేశమునది వ్యతిరేకమగునను కొనిరి. వెంటనే మహాత్ముడు తన నివాస మా యూరుకి మార్చుకొని యొక కుటీరం నిర్మింపజేసెను. అందు తన పనివారం స్వచ్ఛంద సేవకులు వచ్చి తగినరీతిగా కుటీరంను నిర్మించిరి. గ్రామమంతయు చెత్త చెదారములతో నిండియుండుట చూచి తానే స్వయంగా గ్రామపారిశుధ్య కార్యక్రమంలో నిలిచి చీపురుగొని వీధులు తుడుచు

టకు మొదలిడెను. అంతటి మహాత్ముడు యిట్లు సఫాయి కార్యక్రమంలో దిగుటయు వెంటనే వారంవరూ తలకొక చీపురుగొని శుభ్రపరచసాగిరి.

గ్రామాభివృద్ధి కార్యక్రమంలో పాదముపెట్టి దానిని తీర్చిదిద్దసాగెను. మోకాలు లోతు బురదగల మార్గమును శ్రమదానంతో మట్టిరోడ్డు గట్టిది వేయబడినది. తరువాత గాంధీ మహాత్మునకు తపాలా సౌకర్యమునకుగాను తపాలా ఆఫీసు నొకదానిని యందేర్పరచిరి. ఇప్పుడు సైగాను గ్రామం వెలుగులోనికి రాజొచ్చినది! ఆయనకు తంతివార్తలు రోజునకు వందల మీద వచ్చుటచే తంతి కార్యాలయం ప్రభుత్వం నిలిపెను. అంధకార బంధురమగు పల్లె వీధి దీపములు, నీటి సౌకర్యం గలిగి పట్టణవాసం మించి శోభించసాగెను.

గొప్ప మేధావులు, ధనవంతులు, రాజకీయవాదులు, మహామంత్రులు; వారు వీరననేల గాంధీతో సంబంధమున్న ప్రతివారు మహాక్షేత్రంగా మారిన సైగాన్ గ్రామమును దర్శించి యభివృద్ధి కాశ్చర్యమందసాగిరి. గాంధీ కలలు పండినవని యాతని పరివారము గ్రామాభివృద్ధి కార్యక్రమమును గూడ చేపట్టిరి! ఇవన్నియు గాంధీ మహనీయునికి ప్రీతికరమగు కార్యములుగా నుండెను.

గాంధీజీ కాశ్రమ జీవితమన్న పరమానందము, సైగాను గ్రామాభివృద్ధికి తెచ్చిన పిదప సబర్మతీనదీ తీరమున నొక దివ్యాశ్రమం స్థాపించి యందుండసాగెను. మహామునులందరూ యిదివరలో నాశ్రమములలో నుండుటాచారము గాని వారి కోవలో జేరుటకు యిచ్ఛగల్గిన గాంధీ మహర్షి జీవితమునకు మూలమైనదాశ్రమ జీవితం గడుపసాగెను.

ఆశ్రమమను పేరుగాని యదియొక కర్మాగారమువంటిది, అధ్యాత్మ జీవితంతో రాజకీయ జీవితం ముడిపెట్టి తానందుండి దేశీయ వ్యవహారములు కాంగ్రెసుద్వారా నడిపించు రథసారథ్యం చేయుచుండెను!

గాంధీ మహాత్ముని దర్శింప ప్రతిరోజూ విదేశీయులు తరచు వచ్చుచుండువారు. ఆయనను దర్శించి సత్యాహింసల బలం నెరుగుచుండువారు. గాంధీ మహాత్మునకు యెదురు నిలిచి యడ్డుగా మాట్లాడుట యెవరికి శక్తిచాలదు! ఆయన చూపుతో వారినాకర్షించి తనవైపు త్రిప్పుకొనగల సామర్థ్యంవాడు. అందుకే మహా నీయునితో సంభాషించుట సులభతరంగాదని మహామేధావులే నిశ్చయించుకొని తగినట్లు సంచరించువారు.

అందుచేతనే మహానాయకుడైయ్యాడు, ఆశ్రమంలో కొన్ని విభాగా లుంచి అందు కష్టార్జిత ధనంతో ఖర్చులు నడిపించువాడు! ఖద్దరువిభాగం గ్రామా భివృద్ధిశాఖ, యింకా యితర స్వయంకృషి శాఖలుంచి పని చేయించువాటు.

మనుష్యులు సోమరులై యుండరాదనియు స్వార్ధమువిడిచి పరులకు సహాయపడవలెననియు దేశభక్తి గలిగి దేశక్షేమమునకు పాటుపడవలెనీ మహా త్ముని మహదాశయం.

దేశభక్తి గాంధీయందు యెట్లుండెనో యొక నిదర్శనం చూపెదను, ఖద్దరువ్యాప్తి దేశంలో విశేషంగా జరుగు కాలంలో భారతదేశమువలన యింగ్లాం డులోని గొప్ప బట్టలమిల్లులన్నియు మూతపడిపోయినవి. కొన్ని వేలమంది పని వారికి తిండిలేకుండా పోయింది! వారు గాంధీ ప్రచారముతో యిట్టిస్థితి వచ్చిందని గ్రహించిరి.

గాంధీని దేశ రాజకీయములలో సంప్రదింపుల కొకసారి లండనుపట్టణ మున కాహ్వానించిరి. ఆయన ఆ సభా సమావేశమునకు హాజరయ్యెను! తరువాత గాంధీగారి కార్యక్రమంలో లాంగుషైరు మాంచష్టరు మొదలగు పెద్దపెద్ద మిల్లు లున్న పట్టణములు దర్శించుటకూడ జేర్చిరి.

గాంధీ ఆ కార్యక్రమం ప్రకార మా పట్టణములన్నియు చూచుచు పెద్దపట్టణములను పోలియున్నవి మూతబడిపోయి యున్నవి యగు మిల్లులను జూపించిరి. గాంధీజీ మా మిల్లులు మూతబడిపోయి కొన్ని వేలు లక్షలు ప్రజలకు తిండి కరువుగా నున్నది! ఇది ఖద్దరు ప్రచారంవల్ల వచ్చిన నష్టమనిరి.

గాంధీ విని వారితో నిట్లనెను! నాకు సత్యాహింసలు ప్రాణములు! వాటిని నేను వదలను మీవారి కపకారం నావల్ల రాలేదే!

ఖద్దరు ప్రచారం నా దేశీయుల జీవనప్రమాణం వృద్ధిపరచుటకు స్వయంకృషి చేసుకొనుటకు తానుకట్టుకున్న వస్త్రముల మూల్యం శ్రమ నా దేశ మువా రనుభవించుటకు నేను ప్రచారం చేయుచున్నాను.

నేను ప్రచారం మొదలుపెట్టి కొలదిసంవత్సరములైంది! ఈ కొలది కాలమునకే మీకు బాధగానున్న నా దేశీయులు నూరు సంవత్సరములనుండిబానిస జీవితం గడుపుచున్నారు! వారిని గురించి నేను జాలిపడవలదా? యని సమాధాన మిచ్చి వారిని మాటలాడనీయలేదు.

సత్యాగ్రహము - సహాయ నిరాకరణము

గాంధీజీ తన చేతిలో రెండస్త్రములు ధరించి స్వరాజ్య సంపాదనం గావించాడు ! రాజ్యంలో బ్రిటిషువారి పరిపాలనం వ్యతిరేకించుటకు జైలునుండి వచ్చినతరువాత సత్యాగ్రహం చేయుట సహాయ నిరాకరణం గావించుట బోధించెను !

కాంగ్రెసువారి తీర్మానముల ప్రకారం గాంధీ యాదేశం ననుసరించి శాసనోల్లంఘనం ప్రధానమయ్యెను ! ప్రభుత్వం సభలను, ప్రచారములను నిషేధించింది ! ఈ నిషేధం నుల్లంఘించుటయే శాసనధికార సత్యాగ్రహం.

శాసనం ధిక్కరించి సభలు జరుపునప్పుడు వీధులవెంట ప్రచా గావించునపుడు ప్రభుత్వం బంధించి గొనిపోవుచుండిరి.

ప్రజలు యేరోజున కారోజు దేశమంతటను శాసనం వదలి జట్టులు జట్టులుగా స్త్రీలు పురుషులు యుద్యోగులు, వర్తకులు, ధనికులు పేదవారు వారు వీరననేల ప్రతివారు జైళ్ళకు వెళ్ళేవారు లాటీదెబ్బలు తినువారు రోడ్లమీద లాగుకొనివెళ్ళగా భీష్మించువారుగా సత్యాగ్రహ సమయం మహాప్రభావంగా నడచింది. సభలు జరిపి చివరిభాగమున విదేశవస్త్ర దహనం గావలెననగా వేలు వందలు ఖరీదుగల చీరలు ఇతర వస్త్రములు లాటుల్లుగా పడిపోగా వాటికి నిప్పంటించి తగులబెట్టారు.

ప్రభుత్వ మెంత తీవ్రంగా నున్నను ప్రాణములపై యాశలువదలి మృత్యుముఖముననిల్చి చావుదెబ్బలు తినుచూ జైళ్ళలో సౌకర్యంలేని భోజనం

'ప్రాయంగా తినుచు దేశమునకై గాంధీజీ మాటచొప్పున ప్రభుత్వంతో
'డిరి! ఇదంతా నాతని సహాయ నిరాకరణ మంత్రబలంగదా.!

గాంధీజీ స్వరాజ్యనిధికై కోటిరూపాయలు ప్రోగుచేయించెను! ఆయన
'రనిమిత్తం బయలుదేరాడు భారతదేశంలో, గాంధీజీ వచ్చుచున్నాడను వార్త
ంచగానే ఆయన్ను దర్శించుటకు లక్షోపలక్షలు జనం గుమిగూడేవారు.

ఆయనకు కాలనియమం హెచ్చు! కాళ్ళకు జోళ్ళు అంగవస్త్రంపైన
ంవా మొలను గడియారం నాల్గుపరకలున్న పిలకతో సువర్ణచ్ఛాయ గల్గి సభ
రాజకీయ సన్యాసివేషంతో వచ్చేవారు. ఖద్దరు ధరించేవాడు! త్రాగుడు
పుడు దేశభక్తితోనుండుడు స్వరాజ్యనిధికి ధనం జేర్చుడను ఆయన మాటల
కోట్లానుకోట్ల ధనం వర్షంవలె కురిసెడిది.

మంగళసూత్రములు గొలుసులు కాసులపేర్లు ఇంకా బంగారు నగలు
నగల రత్నములు నగలు ధనం కుప్పలు కుప్పలుగా వచ్చేది! ఆయన ద్రవ్య
తయు కాంగ్రెసుకు జమకట్టించేవారు. గడియారం జూచుకొని తన కార్య
ం నిమిషం లాలస్యంలేకుండా నడుపువాడు! బాపూజీ వచ్చుచున్నాడనగానే
ంత్వంవారి కేర్పాటుల భారం హెచ్చుగానుండెను.

కలక్టర్లు పోలీసు సూపరెండెంట్లు సమస్త పోలీసు పరివారమాయన
ణకై ప్రజల త్రోపులాటలు తగ్గించుటకు కంటికిరెప్పలా కాపాడేవారు, ఆయన
చుచున్నప్పుడాయనతో యెంతటివారు నడవలేకపోయేవారు.

వారు బ్రహ్మచర్య బలం, సత్యాహింసల బలం బక్కచిక్కిన గాంధీలో

కాంతులు ప్రసరించుచూ బలవంతుని చేయుచుండెడివి. ఒక్కపైసాగూడ తనకై వెచ్చించక దేశమునకు వెచ్చించుటకు నిధిలో జేర్పించుచుండెడివాడు గాంధీజీ.

గాంధీజీ దండీయాత్ర

గాంధీజీ సత్యాగ్రహం మహాస్త్రం వంటిది! అస్త్రమ్మునైన త్రిప్పవచ్చు గాని గాంధీ తలపెట్టినదాన్ని త్రిప్పరేరు! అందులో బాపూజీ దండియాత్ర అతని చరిత్రలో మిగులు ప్రశస్తమయిన ఘట్టం. దాని పుట్టుపూర్వోపృత్తరాలు ముందు మనం గ్రహించవలెను.

ఎందులకాయన మహాత్ముడయ్యెనో గాంధీ నడచిన నడకలే ఋజువు చేసెను. దండియాత్ర ఋజువు విషయం చెప్పుటలో ముఖ్యమయింది. తెల్లదొరల పాసనములో ఉప్పుమీద పన్ను వేయబడింది! ఉప్పును కొన్నవారికి ఆ పన్నులో ధనం కలిపి మనదేశీయుల కమ్మకం చేయుచుండువారు. ఉప్పుకు పన్ను ఎందులకు వేయవలసి వచ్చింది ఆ ఉప్పు యెక్కడిది? అను సందేహం మనకువచ్చును దాని విషయమిది.

తెల్లవారికి సముద్రజలం యెక్కువ వారికి పెద్దపెద్ద ఓడలున్నవి ఆ యోడలు వర్తకమునకు ఉపయోగపడుచుండెను! అనగా అక్కడి వస్తువులిక్కడకు యిక్కడి వస్తువులక్కడికి కిరాయిమీద గొనిపోవుచుండెడివి.

భారతదేశంలో సరుకు గొనిపోవలసిన సమయంలో నావలు ఇంగ్లాండు నుండి రావలెను, భారతదేశమునకు నావలులేవు. వారి నావలే అన్నిటికీ ఉపయోగపడుతున్నందున బాడుగకు నావలు తిరుగుచుండును.

ఇంగ్లాండునుండి సరుకుగొనివచ్చు నప్పుడు సరుకుతో ఉప్పుబస్తాలను నావలు నింపుటకు వేయుచుండువారు. ఆదేశంలో సముద్రం చుట్టును చుట్టి యుండుటచే సముద్రజలం సమీపంలో నందుబాటుగా నుండెను. ఆ జలమును మళ్ళుగట్టి మళ్ళలోకి పోనిచ్చి గట్టిగా గట్టులు బిగించియుంచెడివారు! వాటిని యిగురబెట్టగా మళ్ళలో ఉప్పుకణములు మిగిలియుండేవి! వాటిని ప్రోగుచేసి ఉప్పుకొఠారులలో నిలవచేసెడివారు! నిలువయున్న సరుకమ్ముడు పోవలయును గదా!

అందులకై నిలవయున్న కొఠారులలోని ఉప్పు బస్తాలకు నట్టి లాట్లు కట్టి యోడరేవులకు చేర్చిన సరుకును నావలపై కెక్కించెదరు ఆ నావలు సరుకును భారతదేశమునకు నావలపై గొనివచ్చి యొకచోట నిలువపోసి యుంచెడివారు. ఆ తరువాత సరుకును వ్యాపారస్తులకమ్మి దానిమీద పన్ను వసూలుచేయుచుండు వారు.

లక్షలకు లక్షలు రాశులపై పన్నురూపకంగా ఖరీదుతోకలిపి విక్ర యించి యాలాభమును వారు పొందుచుండిరి, ఉప్పు ధనవంతులనుండి కడుపేద వారువరకు కావలసిన పదార్థం! సమస్త ప్రజలకు వాడకంగా నుండు ఈ ఉప్పు మీద అమ్మకంపన్నుగా లక్షలకు లక్షలు మనదేశంనుండి పోవుచుండెను.

ఈ విషయం గాంధీజి పసిగట్టెను! మనదేశంవారికి మనకుప్పు నీరుండి మళ్ళుకట్టి తయారుచేయుశక్తి యున్నను వాటిని తయారుచేయరాదని శాసనంగా అమలులోబెట్టెను.

అందుచే ప్రతివారు ఉప్పును పన్నుతోసహా కొనవలసి వచ్చుచుండెను మనదేశంలో తయారుచేసికొన్నచో పన్నుబాధ నావకు బాడుగబాధ వర్తకునకు

లాభముబాధ యోచించసక్కరలేకుండా తాను పథకం ఏర్పాటుచేసెను. అదియే దండి సత్యాగ్రహ యాత్ర అందురు.

మహాత్ముడీయుప్పు పన్నుతో ప్రజల ధనం అందులో పేదల ధనం ప్రభుత్వం హరించునాయనియు కష్టాత్ముల ధనం తిన్నచో వారు బాధపొందిన దేశమంతయు క్షోభగదా!

ఈ పన్నుభారం తయారీయు కొంతమందితో యోచించి చేయవలెనని తోడి కాంగ్రెసు నాయకులతో చర్చించి దీన్ని గురించి కూలంకషంగా తర్జన భర్జనలుచేసి యంతయు ప్రభువులతో చర్చించి చేయునది సత్యాగ్రహ యాత్ర తలపెట్టెను.

ఈ సత్యాగ్రహమునకే దండి సత్యాగ్రహ యాత్రయందురు. ముందు తాను చేయు పనిని ప్రభుత్వమునకు తెలియజేయును! దేశీయులకు యే రోజు నుండి తాను సత్యాగ్రహం జరుపునదియు, దాని కార్యక్రమమును వివరంగా ముందు తెలియబరచును! ఈ విధంగా నాతడు తన దండి సత్యాగ్రహ యాత్ర తెలియబరచెను! తానుండు ప్రదేశమంనుండి మారుమూల చిన్న రేవుగల దండి వరకు సత్యాగ్రహ పాదయాత్ర చేసి యచట శాసనధిక్కారంగా నుప్పు తయారు చేయుదునని ప్రభుత్వమునకు ప్రజలకు వెల్లడించెను.

పిదప వొకరోజు సాయంకాలం పాదయాత్రకు గాంధీ బయలుదేరు చున్నాడని తెలిసి ముత్తయిదువులు గాంధీనుదుట కుంకుమ బొట్టు పెట్టి ప్రేమగా సాగనంపిరి. అతడు బయలుదేరుసరికి గాంధీతో నాశ్రమవాసులు పదిమంది సుమారుండిరి. క్రమంగా మకాములకు దారిలోనికి ప్రజలు లక్షలాది వచ్చి చేరిరి. దండి జేరుసరికి యా ప్రదేశమంతయు జనమయమయ్యెను, ప్రభుత్వ మందరి

నెట్లు బంధించగలదు; అందుకే వారు గాంధీ దండి సత్యాగ్రహంలోని కీలకం గ్రహించిరి, దండిలోని జనమందరు వంట పెట్టి యుప్పును తయారుచేసి ప్రభుత్వమునకు కన్ను తెరిపించిరి.

ఈ చర్యలో తెల్లదొరలు యుప్పుమీద పన్ను తీసివేసి వారికి వీలుగల చోటులలో నుప్పును తయారు చేయుటకు ప్రభుత్వ మడ్డగించదు. ఈ విధంగా గాంధీ మహాత్ముడు పేద మొదలు ధనవంతునివరకు నిత్యం వాడకంలోనున్న నుప్పుమీద భారం తొలగించి తన దేశీయుల కుపకారం చేసెను. ఈ దండి సత్యాగ్రహం మాత్రం మహాత్ముని జీవితచరిత్రలో సువర్ణ ఘట్టంగా చెప్పనగును. ఇట్టి నాయకుడు మన మహాత్ముడని ప్రజలు పొగడుకొనిరి.

గాంధీ నిస్వార్థ గుణము

ఇంతటి ప్రముఖుడై కోట్లు లక్షలు ధనం సంపాదించుచుండు భర్తను చూచినది కస్తూరిబాయి ఒకనాటి కాలమందు యాతనికి వచ్చిన నగలుచూచి యందులో తనకు నచ్చినది తీసుకొని దాచినది. గాంధీ తనకు వచ్చిన యావత్తు ధనముపైన మిగల్చకుండ లెక్కతేల్చి కాంగ్రెసు నిధికి జమ చేయించువాడు. ఆనాడు లెక్కలలో నున్న వస్తువు తనకు కనిపించుటలేదు దానితో నాతడు వెదకి వెదకి భార్యను పిలిచి యిట్లనెను; నాకు వచ్చిన వస్తువులలో నొకటి కనిపించ లేదు! నీవు తీసినావా? యని యడిగెను. అందులకామె విని నేను నాకు నచ్చినది గాన తీసుకొంటినన్నది, ఆ తరువాత వారిద్దరకూ వాదము లేచినది.

ఆ సొత్తు మనదికాదు! దేశంవారిది దానిని మనం వారికి జమ కట్టవల యును యిమ్మయని యడిగెను. ఆమె యిట్లనెను. మీరు సంపాదించిన సొమ్ముపై భార్యకు పెత్తనం లేదా? దానిని భార్య యనుభవింప హక్కులేదా? భర్తసొమ్ము భార్య గ్రహించుటలో నేరం లేదనెను. అతడు విని నీవు చేసినది దొంగతనం, నాకు చెప్పకుండా తీయుటొకటి పరుల ద్రవ్యం స్వంతంగా భావించుట మరొకటి నేరంగా యెన్నబడును, దాని నిమ్మనెను.

అది విని భర్త సొమ్ము భార్య పుచ్చుకొనుట నేరమా? భర్త ద్రవ్యముపై భార్య యనుభవించుటకు హక్కులేదనుట యేమి న్యాయం మీరు న్యాయవాదులై యిట్టి న్యాయం చెప్పుదురా? యిది తనదనెను, అతడు మనదికాని ధనం మన ముపయోగించరాదు ముట్టరాదు ప్రజా ద్రవ్యమును ప్రజలకై యుపయోగించవలెనని తన నిస్వార్ధ గుణం భార్యకు వెల్లడించి యా నగ గైకొని నిధికి జేర్చి తనకు దీక్షను కొనసాగించెను. ఇంతటి త్యాగి గాంధీ మహాత్ముడు.

గాంధీ - సుభాస్ చంద్రబోసు

కాంగ్రెసులో నతివాద పక్షమొకటి యుండెను. దానికి సుభాస్ చంద్ర బోసు నాయకుడు. ఈ సుభాన్‌బోసు వంగదేశీయుడు. ఈయన యింగ్లాండులో ఐ.సి.యస్ పరీక్షకు చదువుచూ దేశమునకు వచ్చెను. గాంధీగారి ఉద్యమం ముమ్మరంగా నుండెను. ఆయనకూడా స్వరాజ్యోద్యమునకు బలమగు నూతగా నిలబడి గాంధీగారి ఉద్యమములు చురుకుగా పనిచేయుటలేదని, పోటీప్రభుత్వం నిలుప

వలయునని కాంగ్రెసులో వాదించు చుండెడువాడు. ఈతడు తొందరపాటుతో యుద్యమనియమాలు భంగం గావించుచూ దేశమునకు కీడుకల్గునని భావించి యాతనిని తగ్గించుచుండెను.

కాంగ్రెసు పీఠమున కధ్యక్షుని యెన్నిక యొకసమయమున వచ్చినది. గాంధీ యీతడుపీఠమెక్కిన వడుదుడుకుగా సంచరించునని, భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని, గాంధీ నిలిపెను. సుభాసుబోసు పోటీగానిలబడి గాంధీమాట చెల్లకుండా తానాపీఠ మాక్రమించెను. అప్పుడుగాంధీ యీయోటమి నాదిగాని పట్టాభిదికాదని సమ్మతించెను. కొన్నాళ్ళకు తగువువచ్చి సుభాసుకాంగ్రెసును వదిలి పోటీ ప్రభుత్వం నేర్పాటుతో తిరుగుబాటు చేయనెంచి యత్నించు చుండెను.

ప్రభుత్వ మాతనికి శిక్షవిధించి అదుపులో నుంచదలచి వారంటు జారీ జేసిరి. ఇది యెరిగి ఇతరుల కెరుకలేకుండా తన దేశీయులందరెరిగినను తెలియనీయకుండా ప్రభుత్వమును మోసపరచి మారువేషముతో కాబూలువెళ్ళి అచ్చట నుండి రష్యా, జపాన్, జర్మనీ దేశములు చూడనెంచి అచట నాయకుల సహాయమపేక్షించి బ్రిటిషువారి నెగురగొట్టగా నొక సైన్యమును తయారుచేసెను.

దానికి "అజాద్ హిందూఫౌజు" అని నామకరణంచేసి పెద్దసైన్యమును శిక్షణాపూర్వకంగా తయారుజేసెను. వారికి విదేశీయుల సలహా సంప్రదింపులతో యుద్ధసైన్య శిక్షణము నందారితేరునట్లు తర్ఫీదునిప్పించి తాను నాయకుడయ్యెను.

యీ సైన్యంతో బ్రిటిషువారితో యుద్ధం గావించి తరుమవలెనని పెద్ద పథకంవేసి నడిపించసాగెను. ఆయన జపానుదేశమును దాని పరిసరములందు

యెక్కువగా నిలచి మకాం చేయువాడు! ఆరోజులలో జర్మనీదేశపు నియంత హిట్లరునుకూడా కలుసుకొన్నట్లు బ్రిటిషు ప్రభుత్వమును కూలద్రోయ యత్నించునట్లు చెప్పుదురు.

హిట్లరు యీతనికి రాజ్యాధిపత్యము వహించిన నేతను సన్మానించినట్లు సన్మానించెనని చెప్పుదురు. బాపూజి ఆ యల్లరినితప్పించి ప్రజలకు ప్రాణహాని ద్రవ్యహానిరాకుండా తన నాయకత్వం పెక్కుచిక్కులు పడినను జైళ్ళలో కృశించినను బ్రిటిషువారి యాగడం లెక్కజేయక సమర్థతతో చక్కనిబట్టి రథమును సాగించెను.

అనేకములగు బాధలు, కష్టములతో శాంతమును వదలక బ్రిటిషువారికి బెదరుపుట్టునట్లు జేసెను. వారితో సఖ్యంగా నుండెడివారు. గాంధీకి శత్రువులెవరూ లేరు. జాతిఅంతయు నాతనిమాట శిరసావహించి నడిచిరి. ఇతర దేశాలనుండి యొత్తిడిలు తెల్లదొరలకు వచ్చుచుండుటయు వారిదేశంలో కార్మికపక్ష నాయకులు భారతదేశమునకు స్వతంత్రమిమ్మని పార్లమెంటులో వాదించుచూ మన పక్షమున పనిచేయుచుండుటతో యా ప్రభుత్వంతో బలం తగ్గి హిందూదేశమునకు స్వాతంత్ర మీయవలెనని రాయభారములు పంప సాగిరి.

గొప్పదైన సత్యాగ్రహ సహాయ నిరాకరణోద్యమంలో దేశమంతయు అల్లకల్లోలంగా ప్రజాసమూహములు శాసనోల్లంఘన కార్యక్రమములందు పాల్గొని ప్రభుత్వంవారి దండలననుభవించి జైళ్ళలో సంవత్సరాల కొలది శిక్షననుభవించు భారతీయుల సాత్వికగుణములు శాంతిసమరములు చూచి యెంతచిత్రంగానున్నది! కోటానుకోట్లు ఖర్చుపెట్టి మందుగుండు సామాగ్రి అనేకాయుధ సంపత్తి సంపా

దించి యుద్ధములలో సైనికజల నాశనము గావించుకొనుచు ప్రతిదేశ మపార నష్టం పొందుచున్నది.

ఈ భారతవీరులు గాంధీ నాయకత్వంలో రక్త బిందువులు చిందకుండా ప్రజానష్టము లేకుండా యితరబాధలు రాకుండా శాంతియుద్ధం గావించినారు. వీర లను నడిపించిన నాయకునిలోని మనోబలము, నిగ్రహ సామర్థ్యం యెన్నో విధ ములు నాగరికతా దేశము లనిపించుకొన్న పశ్చిమరాజ్యములు అనేక విధముల కొనియాడుచు యీ భారతీయుల బలం మనకందరకు ముందుదారి చూపునదిగా వుందని వార్తా పత్రికలద్వారా తెలుపుచుండిరి. వారి రాజ్యాంగ సభలయందు మేధావులు సైతం మెచ్చుకొని యీ యాత్మబలం మాట మనమెరుగ మనుకొను వారు.

ప్రపంచంలో మానవబలం బలంగా ప్రతివారు తలచెదరు. శరీర బలం యెల్లకాలం నిలవదు! వయస్సు జారిన పిదప శరీరంలో సత్తువతగ్గును. మొదటి నుండి తనలోను సమస్త ప్రజాసమూహంలోను గప్పబడి రహస్యంగానున్న దొక బలమని బుద్ధిమంతులాత్మ తత్వం నెరిగినవారు తెలుసుకొందురు.

వారలా బలమును మాత్రమే లెక్కపెట్టుకొని యితర బలమును తృణీ కరించెను. ఇట్లు గ్రహించువారు మహామునులకోవకు జెందినవారని యెరుగవలెను. వారికి ఆత్మబలంలోని విలువ తెలియును! అందుచే గాంధీ మహాత్ముడనబడెను.

ఇంగ్లాండు ప్రయాణము-రౌండుటేబుల్ సభ

బ్రిటిషు ప్రభుత్వం గాంధీని సత్యాగ్రహ సమర వేగమున కాగలేక మిత వాదులను, అతివాదులను, కాంగ్రెసు పెద్దలను భారతదేశంనుండి రమ్మని రాజ ప్రతినిధిద్వారా పిలిచిరి. మదనమోహన మాలవ్యా మొదలగువారు బాపూజీ బయలుదేరి వెళ్ళిరి.

గాంధీగారి భోజనం మితమయినది. మేకపాలు బాదంపప్పు వగైరాలు తనతో గొనిపోయెను. కంచిమేకలను తనకు పాలకై యింగ్లాండుకు నావమీద నెక్కించిరి! ఆయనతో మాలవ్యాకూడ యుండెను. మాలవ్యా అనగా నెవరో యనుకొందురేమో కాశీపట్టణంలో హిందూ యూనివర్సిటీ స్థాపించిన మహ నీయుడు.

ఆయనకూడ మంచి పలుకుబడిగలవాడు పెద్ద పెద్ద సంస్థానాధీశులతో చాలా పరిచయమున్నవాడు. కాశీ యూనివర్సిటీకి మహారాజులనుండి లక్షలకు లక్షలు విరాళములు సంపాదించి దానిని నిలిపి ప్రఖ్యాతిగడించిన ప్రముఖుడు. ఈయన మితవాది. సప్రూజ యితరులను న్యాయవాదులు యీకోవకు జేరినవారే.

అక్కడకు నావదిగినపిదప నొక యూరోపియన్ వనిత గాంధీకి తన గృహములో నివాసముండుటకు తావిచ్చి యాతిథ్యం స్వీకరించుటకు సమ్మతింప మని-కోరెను, ఆమె కోరిక గాంధీ మన్నించి వారింటనే బసచేసెను. ఇంగ్లాండు దేశము మంచుమయము. రాత్రిపొద్దు యెక్కువ.

పగలు సూర్యుడు యెనిమిది గంటలకు గాని కనుపించడు. రాత్రి వేళ విద్యుద్దీపములతో వ్యాపారములు యంత్రాగార పనులు, పార్లమెంటు సభలు సమస్తమయిన పనులు జరుగుచుండును. పదహారు గంటలు రాత్రి యెంతసేపు పండుకొందురు కొంతసేపు నిద్రపోయి ఇన్ని గంటలకు పనులారంభించవలయు నని ప్రభుత్వ మేర్పాటు చేయుటచే రాత్రులందు జనము సమ్మర్దముగా తిరుగుచు సమస్తమైన పనులు చేసుకొనుచుందురు.

గాంధీజీకి తెల్లవారుజామునే లేచుట మొదటినుండి యలవాటు. అందుచే భారత కాలమాన ప్రకారం నాలుగ్గంటల వేళ లేచి దంతధావనాదులు గావించుకొని పత్రికా వ్యాసములు, రాజకీయ పత్రములు వగైరాలు చూచుకొనుచు ప్రార్థన గావించి షికారు వెళ్ళుట అలవాటు. ఆయన ఇంగ్లాండులో తన యలవాటు ననుసరించి లేచును. అక్కడివారే ఆ చలికి తట్టుకోలేక బూట్లు, మేజోళ్ళు, చొక్కాలలో చొక్కాలు, పెద్ద టోపీలు వత్తుగా ధరించుచూ, చలికి కరెంటు కుంపట్ల వద్ద చలి కాచుకొందురు. అట్టిదా ప్రదేశము.

ఆ దేశానికి వెళ్ళిన గాంధిజీ తన యుచిత వస్త్రధారణముతో చొక్కాలు లేవు, బూటు సూటులు లేవు. అంగవస్త్రము ధరించి కండువా కప్పుకొని పరుండును, కండువా కప్పుకొని అకుజోడు తొడుగుకొని యూరి చివర పిల్ల కాలువ గట్టు పట్టుకొని మూడు నాలుగు మైళ్ళ దూరము నడిచి పోవును. గాంధీజీతో యాత్రేశస్థులు, సహచరుల మంచులో చలి ఆగలేక ఎన్నో వస్త్రములు ధరించి కూడ నడవలేక పరుగు పుచ్చుకొనువారు. ఆయన నియమ నిగ్రహములు చలికి ఎండకు లొంగనిచ్చునవి కావు.

అది కాక మరల తిరిగి వచ్చి గడ్డ కట్టుకొనిపోవు చలిలో - లండనులోని థేమ్సు నదిలో స్నానము కూడ చేసెడివాడు. ఇది చూచి అచటి వారందరూ ఈతని నిగ్రహమునకు మిగుల భయము, సంతోషము పొందుచుండిరి.

గాంధీజీ ఈ నియమములు గాక మాట్లాడుచో నెదుటివారు తన మాటకు కట్టుబడి యుండునట్లు తగు రీతిగా నేర్పుగా మాట్లాడేవాడు. సత్యాహింసలు తప్పని ఋజు మార్గమునకు సంబంధించియే యాతని చర్చలు, సంభాషణలు మితముగా, నర్థవంతంగా యితరులు తన మాటను కాదనకుండా నిదానించి తూకము తూచినట్లు మాట్లాడును. ఆడిన మాట మరల త్రిప్పడు.

రాజకీయ సమావేశంలో బాపూజి పాల్గొన్న సమయము నందరు పదే పదే ఉపన్యాసము లిచ్చువారితోను, ఇతర నాయకులతోను సంభాషించుచూ వాదోప వాదములు చేయుచుండెడివారు. బాపూజి సభలో నొకప్రక్క కుర్చీలో కూర్చుండి కండ్లు మూసుకొని ఐక్కచిక్కి యున్నాడను కొనునట్లు వారి వారి వాదములు వినుచూ, వారి అభిప్రాయాలు నిర్మలంగా గ్రహించుచుండెడివారు. ఆయనతో వచ్చిన కాంగ్రెసు నాయకులు ఈ నీరస శరీరుని ఎందుకు తీసుకొని వచ్చినామా? ఉలకడు పలకడు. ఏ కార్యమీతడు చక్కబెట్టగలడని నిరాశతో వుండేవారు.

గాంధి మౌనంగా వుండి కనులు మూసుకొన్నా విషయములను చర్చించు కొనుచు తగిన సమయములలో లేచి వారి ఉద్దేశాలు గ్రహించి దానికి బదులు తన సిద్ధాంతములను రాజకీయ పరంగా మలచి ప్రభుత్వానికి చోటు లేకుండా స్వరాజ్య

సంబంధ విషయాలను తీర్మానింపజేయుచుండువాడు. మితవాదు లతివాదుల గమనములలో నున్న వ్యత్యాసం తాను నడచు దానిలోని సౌఖ్యము వివరించును.

పై వాదులు ప్రభుత్వానికి తోడుగా నుండి మెల్ల మెల్లగా స్వాతంత్ర్యం దయాధర్మ బిచ్చముగా పొందవలెనని మాట్లాడుచు ఉపన్యాసములు సాగించేవారు.

చివరకు వారి వాదనలు బలహీనమైనవని, మన దేశములో పరిపాలన ముండతగదని, పరిపాలన చేయగల సామర్థ్యము భారతీయులలో నున్నదనీ, వారు దేశమునుండి వెడలిపోవలెనని ముఖ్యాంశముగా ఆ సభలో వెల్లడించుట చూడగా అతని ప్రభావ మందరకు తెలిసింది. గాంధీని ఏదో గౌరవము చూపించి మనస్సు మార్పించుటకై వారలు యత్నములు చేసిరి. ప్రధానమంత్రి ముందు గాంధీని పెట్టరాదని నిర్ణయించిరి.

గాంధీజీ మాటలలో నున్న బలముతో ప్రధానినుండి స్వరాజ్యము ప్రకటించు కార్యక్రమ మమలుపరచగల సామర్థ్యమాతని యందున్నదని భయపడి ప్రధాని దర్శనమునకు తావీయలేదు.

గాంధీని గౌరవించినట్లుండవలెనను గొప్ప రావలెననీ చక్రవర్తి గాంధీకి విందు చేయునట్లు పెద్ద ఏర్పాటు చేసిరి. భారతదేశమునుండి వచ్చి అన్ని వర్గముల పెద్దలు చక్రవర్తి చేయు విందుకు హాజరు కమ్మని గాంధిజీని కోరినారు. గాంధిజీ మీరు దీన్ని నిర్ణయించ నేను ప్రభుత్వానికి నా హాజరు గురించి వ్రాయుదును. నేను వ్రాసింది సమ్మతించిన వెళ్ళుదును, లేకున్న మానుదునని వారితో నిష్కర్షగా చెప్పెను.

తర్వాత నాతడొక అభ్యర్థన పత్రము వ్రాసి ప్రధానమంత్రికి పంపెను. అందులో ఇట్లుండెను : గౌరవనియులు ప్రధానమంత్రిగారికి గాంధి వ్రాయునది. మీరు పంపించిన విందుకు సంబంధించి నాహ్వానమున కధిపతి చక్రవర్తి. చక్రవర్తితో విందు గుడువవలెనన్న కొన్ని నియమాలు పాటించవలెను.

వస్త్రధారణలో, గమనములో, ఉత్తర వ్యవహారములలో నున్నత స్థాయిగా నడచి అచట వుండవలెను. నేనిప్పుడు చక్రవర్తి దగ్గర విందు గుడుచ టకు మీ దేశము రాలేదు. మాది భారతదేశము. నలుబదికోట్ల జనాభాగల దేశము మా దేశము పేద దేశము. మా దేశములో పద్ధతులు వేరు.

నేను ఇప్పుడు నలభై కోట్ల భారతీయుల ప్రతినిధిగా ఇచటకు వచ్చి యున్నాను. మా పేద దేశమున కనుకూలమగు వస్త్రధారణము, నడక నేను చూపి నడచుచున్నాను. నన్ను పాంటులుగాని, బూట్లుగాని, మీ వేషములుగాని డాంబిక నేను ధరించి వచ్చినచో మీ చక్రవర్తి మా పేదతనం గుర్తింపరు. మా దేశము లోని పేదవారి వేషమును మీ చక్రవర్తికి వారి ప్రతినిధి చూపవలసి వుంది. నేను వేషముతో వచ్చుటకు తమ కంగీకారమైన వచ్చెదను. లేనిచో మానెదను. తమరు ఇంకొక రీతిగా తలంచవద్దు. ఇట్లు మీ గాంధి.

ఇట్లు వ్రాసి పంపిన కవరు ప్రధానమంత్రి విప్పి చూచుకొన్నాడు గాంధీలోని యభిప్రాయము గమనించినాడు. మీరు మీ చక్రవర్తి ప్రక్కన కూర్చుండబెట్టినా నాకు సమ్మతమే. నేను గొప్పనాశించను, కొద్దిగా నుండుటకు విచారించను. నాకు కావలసింది స్వరాజ్యం. నేనా పనిమీద వచ్చాను. మీ విందుల షికార్లు నాకు పని లేదు. నన్ను రమ్మన్న నిరాడంబర వేషముతో చొక్కా గా

యింకొకటిగానీ వేషము ధరించకుండా నేను వచ్చుటకు సమ్మతిని మీరుచూపిన నేను వచ్చెదను అని వ్రాసిపంపెను. దానికి సమాధానంగా సమ్మతించి రమ్మని పిలిచెను.

గాంధీజీ చక్రవర్తి ప్రక్కను కూర్చుండి విందారగించెను! యింతటి నిరాడంబరియైన నాయకుడు బ్రిటిషు ప్రభుత్వాన్ని కూకటివ్రేళ్ళతో లాగివేసిన శక్తివంతుడు మన బాపూజి. అచటనుండి యాతని అనుచరులు యితర నాయకులు బయలుదేరి మనదేశానికి తిరిగివచ్చిరి. అనేకరకములుగా రాయబారములు సంధి యత్నములు దేశంలో విభేదములు తీసుకొచ్చి యీ స్వరాజ్య విషయములు దాటింపజూచిరి కానీ ఆ ప్రయత్నములు ఫలించలేదు. చివరకు సమాధాన మార్గం త్రొక్కవలయునని కొంతకాలానికి ప్రభుత్వమాలోచించెను! సమాన ప్రతిపత్తి ముందు ప్రకటించిరి.

సమాన ప్రతిపత్తిలోని యంశములు యీ క్రిందివిధముగా పొందు పరచిరి! ముందుగా కొన్ని సంవత్సరాలు గవర్నరు జనరల్ పరిపాలనలో నుండ వలయును! ఈ పరిపాలన కాలంలో యెన్నికలు జరిపి పార్లమెంటును నిలుపు టయు గవర్నరు జనరల్‌వద్ద కార్యాలోచన సభ్యులుగా దేశీయ ప్రముఖుల నుంచి వారి సలహానుంచి కార్యక్రమం పరిపాలనా క్రమం నలవాటుపరచిన తరువాత వారి సామర్థ్యమును గుర్తించి స్వరాజ్యం స్వతంత్ర పరిపాలన మిత్తుమనీ యున్నవి.

దేశ స్వాతంత్రము-తదుపరి పరిస్థితులు

ఇట్లు కొన్నాళ్ళు నడిచింది! ఆరోజులలో బ్రిటిషు గవర్నర్ జనరల్ మౌంటుబాటన్ యను యింగ్లీషు రాజవంశీయుడు గాంధీతో కుడిభుజంగా జహ్వా రులాల్ నెహ్రూనుండి కాంగ్రెసు రథసారథ్యమునకు యువరాజుగా నిలబడెను.

ఈ నెహ్రూ మోతీలాల్ నెహ్రూ కుమారుడు కమలానెహ్రూ జహ్వా రులాల్ భార్య. ఆయన కుమార్తెయే ఇందిరాగాంధి నేటి ప్రధాన మంత్రిణి

ఇప్పుడు జవహర్‌లాల్ నెహ్రూను గురించి కొంత యీ సమయంతో ముచ్చటించ వలెను.

గాంధీకి శిష్యుడై యాతని యడుగుజాడలలో నడచువాడు! మోతీలాల్ పేరుమోసిన బారిష్టర్ అలహాబాదులో కాపురముండువాడు, మహామేధావి మోతీలాల్ నెహ్రూ.

జవహర్‌లాల్ కూడా న్యాయపరీక్ష చదివాడు. యువజన నాయకుడై ముందర సంచరించెను! నెహ్రూ కుటుంబం కాశ్మీర్ దేశస్థులు! వారు రాజకీయోద్యోగపరంగా భారతదేశమునకు గంగాతీర ప్రాంతమునకు వచ్చిరి. గాంధీ స్వరాజ్యోద్యమం ప్రారంభించి సాగించు రోజులలో దేశ స్వాతంత్ర్య యుద్ధంలోకి తాను దిగనెంచి తండ్రిగారి యనుమతి సంపాదింప గోరెను. అయన తన కుమారుని యుద్దేశం గ్రహించి మంచిచెడ్డ లాలోచించుటకు సాయంత్రం వేళ నిశ్చయించుకొనిరి.

తండ్రి కోర్టునుంచి వచ్చినపిమ్మట దేశము, దాని భవిష్యత్తు, స్వార్థ త్యాగం, దేశసేవ, గాంధీ యుద్దేశం వర్తమాన పరిస్థితి యిట్టి విషయములరమరిక లేకుండా చర్చించువారు! యిద్దరూ బారిష్టర్లే! న్యాయవిధానం ప్రభుత్వ విధానం రాజ్యాంగ నిర్మాణం యీ విషయం కూలంకషంగా చర్చించి చివరకు కాంగ్రెసులో తన కుమారుడు జేరి నడుపుటకు తండ్రి సమ్మతించెను.

మోతీలాలు మొదట కాంగ్రెసు ప్రెసిడెంటుగా యెన్నిక గాబడెను! ఆ మరుసటి సంవత్సరమే కుమారుడా గద్దెనెక్కాడు! యిదంతా భారతదేశ ప్రజలు గమనించి జవహర్‌లాల్ గొప్ప నాయకునిగా గుర్తించారు. వొకానొక కుంభమేళా సమయం వచ్చినది!

మాఘమాసంలో గంగకు కుంభమేళా యుత్సవము జరుగుచుండును! ఇంకో మహామేళా యుత్సవము పండ్రెండేళ్ళకు వచ్చును! మహామేళాలో కాంగ్రెసువారు సభలుజరిపి కాంగ్రెసు సంబంధ జాతియోద్యమ ప్రచారం గావించ

నిర్ణయించారు. లక్షోపలక్షలు జనం సులభంగా గాంధీగారి సత్యాగ్రహ విషయం స్వరాజ్యం యెందుకు కోరుచున్నదీ తెల్లదొరల పాలనలో అన్యాయములు విప్పి చెప్పు యీ కార్యక్రమం సభలు. ప్రచారముల ద్వారా చేయించదలచిరి.

ఈ వ్యవహారము యువజన కాంగ్రెసువారు, యితర వలంటీర్లు కొన్ని వందలమంది సిద్ధపడిరి. యీ సమయములో ప్రభుత్వము గాంధీవాదులను ఇంత దూరంలో నుండవలయును యీ చెప్పిన హద్దులు దాటివచ్చువారిని శిక్షించెదమనీ నలుగురు కలిసి జేరినచో రిక్షాత్మలని ప్రకటనచేసి పోలీసులను కాపు నిలిపిరి. జన మంతా యాత్రాపరులు స్వేచ్ఛగా వెళ్ళవచ్చును! ఖద్దరుబట్టలు గాంధీటోపి వలంటీరు ప్రేలాడు సంచీ ధరించినవారు నిషేధములోనివారు.

అందుచే వీరందరూ యే ప్రమాదము వచ్చునో నాయకులాజ్ఞను గమనించి నడువనుండిరి.

శాసనోల్లంఘనమునకు పెద్దవాడుండవలెను! వీరు తటపటాయించుచుండగా యువజన కాంగ్రెసు నాయకుడు జహ్వారులాల్ ముందుకువచ్చి శాసనం ధిక్కరించి యావలయము ఛేదించి తనతోటివారందరిని గొనిపోయెను.

మహమ్మదాలీ జిన్నా-పాకిస్థాన్

అంతటి సాహసుడు, మహానాయకుడు కాంగ్రెసు నంతయు పూర్తిగా నవగాహనము చేసుకున్న మేధావి జహ్వారులాల్ నెహ్రూ యని యెరిగి గాంధీజీ తన తదనంతర వారసునిగా నాతని కప్పగించనెంచి ప్రతి ముఖ్య విషయాలలో తనకన్నా ముందు నాతనిచే నడిపించెడివాడు.

మౌంట్ బాటన్ చివరి గవర్నర్ జనరల్‌గా నుండి స్వరాజ్యము భారత దేశమునకు యీయవలసిన సమయములో బ్రిటిషువారు భేదోపాయము నాలోచించి హిందూ మహమ్మదీయులను విడదీసి పోవలయునని కుట్రపన్ని యేమెరుగనివారివలె స్వరాజ్య మిచ్చెదమని ప్రకటించిరి.

ఈ ప్రకటనతో మహమ్మదీయులలో చదువుకున్నవాడు ప్రభుత్వ మున కాంతరంగ స్నేహితుడు పట్టువల విడువనివాడు మహమ్మదాలీ జిన్నా అను నొక విద్యావంతుడు యీ స్వరాజ్య సంస్కరణలో ముందుకు వచ్చెను. ఆయన ప్రభుత్వంవారితో ముందుగా అందరికి తెలియునట్లు నొక ప్రకటనం గావించెను.

అందులో అపూహ్యమగు విషయం గనిపించింది. భారతదేశంలోని జనాభా హెచ్చుభాగము హిందువులు మహమ్మదీయులవారికన్నా జనాభా తక్కువని మీరెరుగుదురుగదా! మీ పాలనలో నున్నప్పుడు మీరు మమ్ములనందరినీ సమానంగా చూచారు! మీరు ఈ దేశమువిడచి పోవుచున్నారు! పరిపాలనం వదలుచున్నారుగదా!

మాకు కాంగ్రెసునందు నమ్మకంలేదు. ఆదినుండియు హిందూ మహమ్మదీయులు విరోధంతోనే మసలుచున్నారు! ఇప్పుడు మీరున్నంతకాలం మీ భయంతో మమ్ము చూచియు చూడనట్లు తిరుగుచున్నారు.

రేపు వారికి రాజ్యాధికారం వచ్చును అందులోనివారందరూ హెచ్చుమంది హిందూమతం వారలుగదా! మాపైన కోపంతో మా సౌకర్యములు చూడరు.

మా జాతివారిని చూచి అన్యాయంగా బాధించెదరు. వారిపాలనలో మేముండము: మాకు యీ దేశంలో స్వతంత్రంగా బ్రతుకుటకు కొంత భాగం కేటాయించి దాన్ని మాకు వప్పగించివెళ్ళుట మీకును మాకును మంచిది. లేక పోయిన మేము నానాబాధలు పడవలసి వచ్చునని యాతడు పట్టుపట్టెను. భారత జాతీయ కాంగ్రెసులోని పెద్దలందరకు ప్రభుత్వం యీ జిన్నా కోరిక విషయం మహమ్మదీయులకు ప్రత్యేక భూభాగం విడదీసి ఇమ్మని పట్టు పట్టుచున్నారు, దీనికి మీరు యేమి సమాధానం చెప్పెదరని ఇది తేలిన తరువాత మీకు స్వరాజ్య మిచ్చిపోదుమని మడితపేచీ లేవదీసెను.

భారత జాతీయ నాయకులలో గాంధీ నెహ్రూ, పట్టాభి, రాజేంద్ర ప్రసాదు, రాజగోపాలాచారి ఇంకా హేమాహేమీలు ఈ విషయంలో విశేషంగా మథనసేయసాగిరి. అందరూ తలకొక అభిప్రాయాన్ని తెలియజేసిరి. జిన్నాను ఈ ప్రయత్నంనుండి విరమింపజేయుటకు చాలా ప్రయత్నంజేసిరి. వెనుకనుండి యింగ్లీషువారు విభేదం కల్పించుటచే చెప్పుడు మాటల రుచితో నాతని మనస్సు మారలేదు మొత్తమంతయు కాంగ్రెసు క్రింద యేకపాలనం గావించినచో దేశమున కంతయు మొత్తం లాభం వచ్చును. విడదీసినచో వారి రాజ్యం చిన్నదై అభివృద్ధి యెక్కువ జేయలేరనిరి.

వీరి మాటలు వీరివే యాతని ఉద్దేశమాతనదే! మనం రాజ్యభాగం భారతదేశంలో సంపాదించుకున్నామా? లేదా అన్న తృప్తి పొందవలెనని జిన్నా కోరిక. ప్రభుత్వమునకు మనం ఈ భూమి ముక్కలుచేసి పోవుచున్నామా లేదా అని వారికి మనస్సులో తృప్తి. మన పాలనకు వీరింత అడ్డు వత్తురా అన్న బాధయే ఈ చీలికకు మూలకారణం.

గాంధీజీ కాంగ్రెసులో "క్విట్ ఇండియా" తీర్మానం పెట్టిననాటినుండి రగులుచున్న గుండెమంట ఈ రూపంగా దేశమును చీల్చిపోయినవారిలో వారు కలహపడుదురు.

మరల మనలకు ఏదో యొకపక్షం సహాయం కోరగలదు! అందులో జేరి మరల కాలుమోపి రెండవపక్షమును ఎత్తుగడపై స్వాధీనం గావించుకోవచ్చు నన్న దురుద్దేశమే ఇంత భారతభూమి చీలిపోవుటకు చేసిన మహాప్రయత్నంగా మన మెరుగవలయును.

తరువాత నాయకులను పిలిచి పేచీవదల్చుకోండి మీ పేచీ వదలిన వెంటనే అధికారం వప్పగింతుము అంతవరకు మీరు వారికి అధికారం అప్ప గింపకూడదనుచున్నారు! ఈ వివాదం తేల్చుకొనుడనిరి.

కాంగ్రెసు పెద్దలు గొప్పగా దీన్నితలచుకుని మనలో మనకు యీ తగవు కల్పించారు దీన్ని ముందర మహమ్మదీయులలో విద్యాధికులచే చెప్పింత

మని కాంగ్రెసులో పనిచేయుచున్న మౌలానా అబ్దుల్ కలామజాద్ వంటి వారిచే సామమార్గంగా కబురుపంపిరి! రాయబారంగా పోయిన పెద్దలను జిన్నా యిట్లనెను :

మీరు కాంగ్రెసు బానిసలు! తోటివారి గౌరవం, స్వతంత్రం వాంఛించరా? మీకు ఏదో మతుమందు కాంగ్రెసువారు చల్లియున్నారు! తమరు వారికి తొత్తులుగా నుండదలచివ పడియుండుము నేను నా పార్టీ మాత్రం మీతో జేరము.

సిగ్గులేక భారతీయులమను హిందువుల పెత్తనంలో పడియుందురా సవతితల్లి ప్రేమతో వారు మిమ్ము చూచుచున్నారు. కార్యసాధనకు మిమ్ము కలుపుకున్నారుగాని స్వతంత్రం వచ్చిన తరువాత మిమ్ము వారు గవ్వకు కొరగానీయరు చాలుచాలు తమరు చెప్పుమాటలు నాకు రుచించవని జిన్నా త్రిప్పి పంపెను. వారు చేయునదిలేక తిరిగివచ్చిరి. జిన్నా మాత్రం పట్టు వదలలేదు.

తరువాత గాంధీ, నెహ్రూ, రాజగోపాలాచారి యింకా పెద్దలు యీ పేచీని గురించి లోతుగా ఆలోచించారు! ఇప్పుడు భారతదేశమును చీల్చిగాని వీరు వెళ్ళదలచలేదు. ఈ చీలికతో హిందూ మహమ్మదీయ ద్వేషం పెరుగుతుంది. ఒకపై పునిల్పి రంగంలో నాటకమాడించవచ్చుని భావించుచున్నారు. మనం వారికి లొంగకుండా మనమే పరిష్కారం గావించెదము. మహమ్మదీయ జనాభా ఎక్కువ గల ప్రాంతము బెంగాలురాష్ట్రంలో వుంది అదియు తరువాత ఎక్కువగా వుంది, ఉత్తరభాగంలోను గలదుగదా! మనమారాష్ట్రములను ముక్కలుగా విడదీసి వారి జనాభాయున్న ప్రాంతము వారికిచ్చెదమని తర్జనభర్జన తరువాత నిశ్చయించిరి. ఇందులో కొంతమందికి దేశవిభజనమునకు యేమాత్రము సమ్మతించలేదు.

కాని మంచి చతురతగల రాజగోపాలాచారి సలహాతో బెంగాలులోని తూర్పుభాగమును కాశ్మీరుపైనున్న భారతదేశ భూభాగమున్ను వారికిచ్చుటకు సమ్మతిని చూపిరి. వారి రాజ్యమునకు రవాణాసౌకర్యములకు ఓడరేవుగా కరాచీ పట్టణమును వదల నిశ్చయించిరి.

ఇట్లు పెద్దలు నిశ్చయించిన భాగం మహమ్మదీయులు పాకిస్థాన్ రాజ్యం విడదీసి యిమ్మనిరి. దానికి జిన్నా సమ్మతించెను. తెల్లవారు ఈ ప్రకారం వారు 1947 సం అగష్టునెలలో భారత స్వాతంత్ర్యమునిచ్చి వెడలిపోయిరి. ఈ స్వతంత్ర భారతదేశమునకు రాజ్యాంగ నిబంధనలు వ్యవహారము తయారు చేయించిరి :

జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో పార్లమెంటు సభ్యులు ఎన్నికైరి. ఆయన పార్లమెంటు నాయకుడై ప్రధానమంత్రిపదవి స్వీకరించెను. తరువాత రాష్ట్రపతిపదవికి ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకొనిరి, ఇట్లు రాష్ట్రపతి ప్రధాని పదవులుపొంది కాంగ్రెసు నాయకత్వంక్రింద రాజ్యం సాగుచుండెను!

నైజాము సంస్థానము - రజాకార్లు

భారతదేశానికి దాస్యవిముక్తి వచ్చి జాతీయ పరిపాలనము సాగించబడు చుండెను. భారతదేశంతో ఐదువందలు పైచిలుకు చిన్నచిన్న జమీందారీలు ఉండి పెద్ద పెద్ద సంస్థానాలు కలిసియున్నవి. అట్టి సంస్థానాల్లో హైద్రాబాదు నిజాము రాజ్యం పెద్దది. అతనికి బ్రిటిషువారి కాలం నుండి స్వంత నాణేలు, స్వంత రైలు మార్గాలు, న్యాయస్థానాలు వున్నవి. అతడు ప్రపంచంలోని కోటీశ్వరులలో అగ్రే సరుడు. అతడు మహమ్మదీయుడు. భారత రాజ్యాంగము ననుసరించి సంస్థానా ధీశులు జాతీయ ప్రభుత్వానికి కప్పము కట్టవలెను. అది ఇంగ్లీషువారి కాలమునుండి వచ్చుచున్న విధానము.

జిన్నా పాకిస్థాన్ రాజ్యముగా భారతదేశంలో చీలికలు తెచ్చి మహమ్మదీయ రాజ్యం నిల్పినాడుగదా! నేను సంస్థానాధీశులలో పెద్దవాడను. నా రాజ్యములోని ప్రజలందరూ హెచ్చుగా హిందువులు. నాయది మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక సరిహద్దుగా వ్యాపించిన రాజ్యం. నా వద్ద సైన్యం ఉంది, ధనముంది. ఇదిగాక జిన్నా పాకిస్థానుగా దారితీసి యున్నాడు! ఇప్పుడు

జాతీయ ప్రభుత్వమును ధిక్కరించి నిజాము రాజ్యముగా నిలిపెదను! దాంతో మన మహమ్మదీయుల రాజ్యం భారతదేశంతో బలము గలదగును. అప్పుడు రెండు రాజ్యములు కలిసిన రాజ్య, సైనిక సంపత్తి పెరుగుటకు వీలగును.

ఇప్పుడు ఈ జాతీయ నాయకులు ఏమి చేయగలరు? నాకు బలముగా బ్రిటిషువారు వెనుక నుందురు! తరువాత క్రమంగా భారతదేశంలోని భాగము నాక్రమించిన రాజ్యము జరుగగలదు. మన ప్రభుత్వము క్రింద ఈ హిందువు లుండగలరని యోచన బయలుదేరెను.

ఈ యాలోచనము నైజాముకు గల్గినదో లేదో ఇంతలో నాతని రాష్ట్రమందు మహమ్మదీయులు రౌడీమూక రజాకార్లు అను పేరుతో బయలుదేరెను. వారు నైజాం రాష్ట్రమంతయు మహమ్మదీయులే యుండునట్లు, హిందువులుండకుండా వారిని తరిమివేసి నానాబాధలుపెట్టి బయటకు పంపించి, అచట హిందువుల ఇళ్ళు, దొడ్లు, పొలాలు ఇతర ధనములు స్వాధీనం గావించుకొని నైజాం రాష్ట్రమంతా మహమ్మదీయము గావించ తలపెట్టెను. ఈ ఉద్దేశం సన్న సన్నముగా నైజాము గూడా విని సమ్మతించి యెరుగనట్లు పైకి నటన గావించసాగెను.

ఈ రజాకార్ల ఉద్యమం మెల్లగా ప్రారంభమై క్రమంగా రాష్ట్రంలోని తుంటరిమూక పెద్దదిగా మారింది. వారి జనసంఖ్య పెరిగింది! వారు ముందు కార్యమునకై పథకం వేయసాగిరి. క్రమంగా వారు ముఠాలుగా తయారై దోపిడులు, గృహ దహనాలు, స్త్రీల నవమానం చేయుట మొదలుపెట్టిరి. హిందువులు వెడలిపోవుటకు సంస్థానంలోని హిందూ కుటుంబాలను తరిమి బాధపెట్ట సాగిరి. వారు ముదిరిన కొలది నిజాము వారినణచ శక్తిహీనుడయ్యెను.

ఇట్లు తుంటరిమూక సంస్థానంలోని హిందువులకున్న స్థితిగతుల నాక్రమించి గృహములనుండి పారద్రోలి పొలములు, దొడ్లు తాము స్వాధీనం గావించుకుని అనుభవించుచూ హిందువులను. మీ రాజ్యములోకి పొండు! ఇది ముసల్మానుల రాజ్యము! హిందువు లుండతగదని పెద్ద నినాదములతో వివిధములగు

నాయుధములతో కత్తి కటారులతో విచ్చలవిడిగా తిరిగి హైందవులను తరుమ సాగిరి.

ఈ రజాకార్ల బాధ రాక్షసబాధ మించిపోయింది. స్త్రీ పురుషాదులను చెప్పరాని హింసలకు పాలుచేసి సంస్థానమంతయు తమదే పరిపాలన అన్నట్లు బాధించ మొదలుపెట్టిరి. ఈ సంస్థానంలోనే ప్రజలందరు శరణ్యములేక తమ పొలములు యిళ్ళు వాకిళ్ళు సమస్తం వదులుకుని పారిపోవుచుండిరి. ఇందులో కొందరు విద్యావంతులు, రాజకీయవేత్తలు జాతీయప్రభుత్వమునకు ఈ బాధలు తరుముటలు ఆస్తులాక్రమించుటలు స్త్రీలను అవమానపరచుట మొదలగు యీ రాక్షసకృత్యములు వివరించి తగురీతిగా నదుపుచేయకున్న నిలబడుట నరకంకన్నా బాధగా నున్నదని యొత్తడి చేసిరి.

ప్రధానమంత్రి నెహ్రూ రాష్ట్రపతి రాజేంద్రబాబు హోంమంత్రి వల్లి భాయిపటేలు ముగ్గురూ మితిమీరిన ఈ దుష్టచర్యలు విప్లవాత్మకమగు నటకలు గమనించి నైజాం వీరిని కాదనుస్థితిలో నున్నాడు కొంత సమ్మతిగూడ నుండు ననుకొని వారు ముందుచేయవలసిన పనిగురించి రజాకార్ల ముమ్మరము క్షీణింప జేసి రాజ్యం సుఖవంతంగా నుండుట ఆలోచించిరి.

ఇప్పుడు వెంటనే సైనికచర్యతప్ప యితర మార్గములేదు. సైన్యమును పంపి రజాకార్లను బంధించి శిక్షించి సంస్థానమును రద్దుచేసి ఆ రాష్ట్రమును యేక ప్రభుత్వపాలనలో నిలుపదగిన విధానము తీవ్రంగా నిర్ణయించిరి.

రజాకార్లుచేయు ఘోరములు భరించలేక ప్రభుత్వమునకు మొరలిడిన మొరనాలించి ఉక్కుమనిషి అని పేరుగాంచిన హోంమంత్రి వల్లభాయి పటేలు ఒకనాటివేళ తెల్లవారగట్ల మూడుగంటలకు సైనికచర్య కాజ్ఞాపించెను. వెంటనే ప్రభుత్వ సైన్యము నిజామురాష్ట్రంలో ప్రవేశించినది.

రజాకార్లన్న వారలను ఇదివరలోనున్న ఫిర్యాదు ననుసరించి వెదకి వెదకి పట్టుకుని బంధించి రోడ్లపై నిలబెట్టి లాటీలతో చావమోది రోడ్లపైప్రాకించి

రక్తం కళ్ళజూచునట్లు శిక్షింపజేసిరి. రజాకార్లా క్రమించిన స్థలములు పొలాలు యిళ్ళు వాకిళ్ళు సమస్తం యెవరివి వారికప్పగించిరి. మరల రాజ్యంలో సుఖ శాంతులు వర్ధిల్ల సాగెను.

వల్లభాయి పటేలు ఈ సంగతి గుర్తించి సంస్థానం రద్దుచేసి భారత ప్రభుత్వంతో కలిపివేసెను. బికనీరు, దర్భాంగ, భోపాల, మైసూరు, కొచ్చిన్ మొదలగు రాష్ట్రీయములైదువందలపైనున్నవి. భారతరాజ్యాంగ సూత్రంనను సరించిభారత జాతీయ ప్రభుత్వంలో కలిపివేసెను.

గాంధీజీ సంపాదించిన స్వరాజ్యపాలనలో సమర్ధులగు సహచరులు మరల విరోధం లేకుండా రాజ్యాంగసూత్రముల ననుసరించి భారత జాతీయ ప్రభుత్వం దృఢపడి బ్రిటిషువారి పన్నాగములకు లొంగక స్వతంత్రులై తోడి రాజ్యములవారితో అనగా పశ్చిమదేశములవారితోను పూర్వదేశములతోను ప్రతి నిధులనుంచి రాయబారి కార్యాలయములు స్థాపించి ఇతరరాజ్యములతో తీసిపోని విధంగా చాకచక్యంగా నడిపించుచుండిరి.

జిన్నా రాజ్యం చిన్నది. ఆదాయం తక్కువ. అభివృద్ధిపథకములు క్రమంగా వేయుచూ పరిశ్రమలను యంత్రాంగములను పెంచుచూ జాతీయాభివృద్ధి గడించుచుండిరి. కాంగ్రెసు నాయకత్వంలో ప్రభుత్వం నేర్పుగా పరిపాలన క్రమంగా సాగించుచుండెను. కాంగ్రెసుసంస్థ పటిష్టం చేయుచు దాన్ని చెండ నాడకుండా కాంగ్రెసులోని విద్యావంతులనే యెన్నికలలో కాంగ్రెసు తరఫున నిల బెట్టి పరిపాలనా యంత్రాంగం బలంగా నడిపించుచుండిరి.

నౌఖాలీ దురంతములు - గాంధీ యాత్ర

గాంధీమహాత్మునకు హింసామార్గం నచ్చదు. కోపమును శాంతంతో జయించవలెను కోపంతో కాదను సిద్ధాంతమాయనిది. నైజాంతో రజాకార్ల ఉద్య మం అణచివేసి ఆ సంస్థానమును భారతజాతీయ ప్రభుత్వంనందు కలిపివేయగా

పాకిస్థాన్‌వారికి వారివన్నాగాలకు వ్యతిరేకం జరిగినదని మండిపడసాగిరి. తూర్పు బెంగాలులో హిందూకుటుంబములు హెచ్చుగానుండి ధనవంతులై యుండుట కచటి మహమ్మదీయులకు కన్నెర్రగానుండెను. హిందువులను జాతీయప్రభుత్వం నిజాం రాష్ట్రమున రజాకార్ల రాజ్యం కలుపుకున్నారు. ఇప్పుడుమన పాకిస్థాన్‌లో హిందువులను తరిమి ఈ యాస్థిపాస్థులు తామనుభవించదలచి దుర్మార్గానికి దిగిరి.

తూర్పు బెంగాలులో నౌఖాలీయను ప్రదేశం ఈ దుష్టప్రచారములకు నిలయమైనది. వారు రోజురోజు ఈ విధంగా తూర్పుబెంగాలులోని హిందువులను నానాహింసలు పెట్టసాగిరి. యిళ్ళు కోపిళ్ళు, గృహం లాక్రమించుట, తోటలు భూములనుండి యజమానులను తరిమి తాము స్వాధీనం గావించుకుని కొట్టి తిట్టి తరిమివేయుట ఇంకా ఎన్నో దురాగతములు చేయుచు చివరకు నరకంగా తయారయ్యెను.

ఆస్థిపాస్తులు వదలి కట్టుబట్టలతో అచటివారు హిందువులు తరుమ బడగా యా దేశం వదలివచ్చిరి.

నిజాము సంస్థానమువలె అది మన స్వాధీనములో నున్నచోటు గాదు. ఏమనుటకు వీలులేదు. ఏదియైనా మందలించబోగా కయ్యమునకు కాలు దువ్వెదరు. సహింపలేక మమ్ములను తరుముటకు యత్నం చేయుచున్నారని ప్రచారముచేసి మహమ్మదీయ రాజ్యముతో విరోధము తెచ్చిపెట్టు పన్నాగం పన్నుదురు. ఇది వారి పథకము.

ఇట్లు నవాఖాలీలో నరకమును హిందువులనుభవించసాగిరి. యెవరికీ దానినాపుచేయు శక్తి చాలకున్నది. మార్గమేమాయని అందరూ దేశంలోనివారు విచారించసాగిరి. చివరకు గాంధీమహాత్ముడు నవఖాలీయాత్రను తలపెట్టెను. తానాప్రదేశానికిపోయి పెద్దలగువారితో చర్చించి ఈ దురాగతం మాను ప్రయత్నించసాగెను. గాంధీజీ నవఖాలీ ప్రయాణం సిద్ధపరచుకొని తన ప్రయాణము ముందుగానే ప్రకటించెను. కొంతమంది సహచరులను వెంటబెట్టుకొని యా నర

కంలోకి దూకెను. గాంధీమహాత్ముడు వచ్చుచున్నాడనగానే అచ్చటిపెద్ద
వగా సంతోషించిరి.

"నవఖాలీకి బదలా" యని యొక ఉద్యమము లేవదీసిరి.
ములోనున్న మహమ్మదీయులను చంపినవారికి బహుమానము ప్రకటి
ఒక్కొక్క మహమ్మదీయున కింతచొప్పున యని సొమ్ము నిర్ణయించి
భారతదేశంలోని మహమ్మదీయులను చంపసాగిరి. పాకిస్థాన్‌వారు భ
మహమ్మదీయజాతిని సర్వనాశనం గావించుచున్నారన్న గోలపెట్టిరి.
దీయ ప్రభుత్వములు యిందులోని నిజానిజములు గమనించి భారత ప్ర
సంభాషణలు సాగించిరి. వారు తటస్థముగానుండి మేము యెవరినీ దే
యెవరో కుర్రవాళ్ళు నవఖాలీ బధలాయను నాదము లేవదీసిరి. మేము
మాలోచించెదము. మాకెవరికీ అపకారముచేయ తలపులేదు మీ
చించండని ప్రత్యుత్తర మిచ్చిరి.

ఎవరిగొడవలో వారుండిరి. గాంధీజీ కలుగజేసుకొన్నను
నను వారు హింసాత్మక చర్యలు జరుపుచుండి యుండుటచేత గాంధీ
ములో హింసాత్మక చర్యలు జరుగుటకు సమ్మతించలేదు. నాదేశంలో
గిన నేను సహించజాలను, అమరణ నిరాహారదీక్ష చేతునని ప్రె
కొనెను. దీనితో దేశంలో గాంధీజీయందు కొంత వ్యతిరేకభావం
సాగెను. అట్లువయించిన సంఘం రాష్ట్రీయ స్వయంసేవక సంఘం.

ఈ సంఘం హిందూమతమును సమర్థించి దాని అభివృద్ధి
మతప్రధానమగు వ్యవస్థ. ఇందులో హిందువులను కాపాడుచు హై
మును నిలబెట్టి దాని ఖ్యాతిని పెంపుచేయ పాటుపడువారు. వీరందరూ
దీయుల రాజ్యము కావలయునని వారు కోరినప్పుడు హిందూరాజ్యం
రాదా? ఈ గాంధీకి యిది యెంత విషయం, దేశక్షేమం చూచినాడు.
సంపాదించాడు సుఖముగా నొకచోట కూర్చుండక శత్రువులకు మన
యిచ్చుకొనుట తగదు. మనలో పెద్దవాడు ఈ విధంగా మసలినచో
యేమున్నది? ఈ ముసలివాడు మనకడ్డంగా నిలబడుచున్నాడు, వీ

తప్పించుకోవలెను. భారతజాతీయ నాయకులు గాంధీ మాటను కాదనలేరు. మాట విన్నచో ఈ ప్రమాదం దేశీయులలో పెచ్చుపెరుగుచున్నది. ఏమిచేయుదమా అని యోచించసాగిరి.

ఇప్పుడీ విషయంలో వ్యతిరేకంగా దేశమున పరిణమించుటచే వారికి బాధాకరంగా నున్నది. తెల్లవారు యింతగా విభేదం నాటించి కలహములుపెంచి దేశసౌభాగ్యమును పాడుచేయ వి తనమువేసి వెళ్ళారు. ఇది పెద్ద అంటువ్యాధిగా మారింది. మునుపు హిందూ మహమ్మదీయు లందరు యెవరి మతం పద్ధతులలో వారుండి సహాయం వచ్చినప్పుడందరూ యేకంగా నిలబడి దేశం నభివృద్ధికి తెచ్చుటలో తోడ్పడుచుండెడివారు.

గాంధీజీ అంత్య జీవితము

గాంధీమహాత్ముడు ఢిల్లీలో మకాముస్నప్పుడు బిర్లా మందిరంలోనే నివసించువాడు. గాంధీకి వారు తమ యిండ్లలో నుంచినచో మహానాయకుని కొరకు వచ్చేవారు వెళ్ళేవారు సలహా సంప్రదింపులు జరుపుకొనువారు. రోజుకు గాంధీ దర్శనమునకు కొన్ని వేలు వందలు వచ్చుచుందురుగదా! అందుకై గాంధీజీ కొక కుటీరము ప్రత్యేకంగా నిర్మించిరి. అది యొంటి స్తంభముపైన వేసిన చుటు గృహం. పేరుకు చుటుపాక కాని అది కోటీశ్వరులు గాంధీమహాత్మునకు కట్టించినది యెట్లుండునో యెరుగవలెను.

ఆ కుటీరంలో గాంధీ నివసించుచుండువాడు. అదియు నొకయాశ్రమంగానే యుండియున్నది. మహాత్ముడిట్లు బిర్లా గృహంలో నివసించుచూ కాంగ్రెసు వ్యవహారములు దిద్దుచూ స్వతంత్రభారతం కన్నులార చూచి మురియుచుండెను.

ప్రతిదినం బిర్లా మందిరంలో సాయంసమయంనందు ప్రార్థనా సమావేశములు ప్రతిరోజు జరుగుచుండెడివి. ఆ సమావేశాలకు వేలాది ప్రజలువచ్చి గాంధీజీ "రఘుపతిరాఘవ రాజారామ్" గీతము "వైష్ణవజనతా" గీతము సమిష్టిగా గానముచేయుదురు. తరువాత గీతాపఠనము పిదప దేశీయ విదేశీయ రాజకీయ చర్చలు నడచుచుండెడివి. తరువాత యెవరిదారిని వారు పోవుదురు. ఇట్లు బిర్లా

గృహము గాంధీజీతో ప్రఖ్యాతి పెరుగుచు ప్రజలు యెక్కువగా మహాత్మునకై వచ్చెడివారు.

గ్వాలియరు పట్టణం ఢిల్లీకి దూరముగా నున్నది. గ్వాలియరు పట్టణము రాజధానిగా సంస్థానాధీశుడు గ్వాలియరు మహారాజు నివాసముండెడివాడు. ఇక్కడ మహారాష్ట్రులు పదిహేనువేల గడపయున్నది. రాష్ట్రీయ నాయకత్వము లోనే బయలుదేరింది! ఈ గ్వాలియర్ ఆ సంస్థకు గుండెకాయవంటిది. ఆ సంస్థ సమావేశము గ్వాలియర్‌లో జరిగినవి. ఆ సమావేశముకూడ రహస్యముగాజరిగినదే, కాంగ్రెసు ప్రభుత్వము ఈ సంస్థను విప్లవసంస్థగా దలచి యొకకన్ను దాని మీద వేసియుంచెను. వారిచర్యలు పరిశీలించుచుండెను.

వారు సమావేశమైన పిదప కార్యసంఘము రహస్యముగా ముగ్గురో ఐదుగురో యుందురు. వారు యొక తీర్మానము గావించుకొనిరి. అదేమనగా గాంధీజీ మహమ్మదీయులను సమర్థించుతున్నాడు. మనవారిని లోకువచేయు చున్నాడు. వారిని బాధించరాదననుగాని మనవారుపడు బాధలు గమనించడు. ఈతడున్నంతకాలము మహమ్మదీయులు రెచ్చిపోయి మనకు మన హైందవ జాతికి ద్రోహము చేయుదురు. వీనిని చంపివేసినచో మన ప్రభుత్వములోవారిని వెనుకవేసుకొని వచ్చువారులేరు. ఈతని లోకువ వారు బాగా కనిపెట్టివున్నారు.

వారిలో శంకలేకుండా గాంధీని చంపువారెవరని ప్రశ్న ఉదయించినది దానికెవరూ సమాధానము చెప్పలేదు. ఇప్పుడు మనమీద ఈ కార్యముంది. దీనిని తీర్చవలెను, యెవరూ ముందుకురాలేదు. మనముచీట్లువేసుకుందాము ఎవరికి ఈ హత్య గావింప చీటివచ్చునో యాతడు తప్పక పోయి సందేహించక గాంధీని హత్యచేసి రావలెను. దీన్ని తిరుగరాదనీ యొకకట్టుబాటు చేసుకొనిరి, ఆ ప్రకారము చీటి పంచగా అవంతు శ్రీ నాధూరామ్‌గాడ్సే అను ఎల్. ఎల్. బి. లాయరు ఈ సంఘసభ్యునకు వచ్చింది.

అతడు విమానముమీద ఢిల్లీ బయలుదేరి వచ్చాడు. సమయముకొరకు వేచివున్నాడు. యెప్పుడు యెక్కడ గాంధీని కాల్చవలెను? బిర్లాగృహములోకి పోలేము. ఇతరప్రదేశాలలో నుండగా వీలుపడదు. బహిరంగ ప్రదేశాలలో

సుండగా కొట్టవలెను. అంతవీలు యెక్కడ దొరుకునని యోచించెను. సాయం సమయంలో ప్రార్థనా సమావేశములోకి ప్రవేశించి ధైర్యముగా తుపాకీ కాల్చ వచ్చును. అదియే సరియగు సమయము. ప్రజలందరు, నిర్భయముగా ప్రజల యెదుట ధర్మమునకై గాంధీని కాల్చవలెను. నేనిందుకు సిద్ధపడియుండవలెను.

యెప్పుడు సాయంత్రమగునా ప్రార్థనా సమావేశ మెప్పుడగునాయని వేచియుండెను.

ప్రార్థనా సమావేశమునకు ప్రజలందరూ వచ్చారు. కోలాహలముగా నున్నది. గాంధీజీ అప్పుడే సమావేశమునకు హాజరై కూర్చుండి యున్నాడు. అంతకుపూర్వమే అన్నియు సిద్ధపరచుకొన్న గాడ్సే సభలోకివచ్చి ముందు కూర్చుండి యుండెను. గాడ్సే తుపాకితీసి గాంధీకి నమస్కరించి గురిచూచి కొట్టెను. అఖండ రామభక్తుడగు గాంధీజీ హేరామ! హేరామ! హేరామ! అని ముమ్మారు రామస్మరణము గావించి నేలకొరిగి పోయెను. ప్రజలందరూ భయపడి నలుదిశలు పరుగెత్తిరి. కొందరు బలవంతులు నాథూరాముగాడ్సేను గట్టిగా పట్టుకొని బంధించిరి.

గాంధీ మరణవార్త ప్రపంచమంతయు ప్రాకిపోయింది. కంటినీరు పెట్టనివారు గాంధిని తలచి బాధపడనివారు యంతటి మహాత్ముని ఛంపినవాడెంత కిరాతకుడో యనువారు దేశమంతయు అల్లాడిపోయెను. అయన శవమును రాజలాంఛనములతో యమునానదీ తీరము రాజఘాటులో సమాధికట్టి స్మారక చిహ్నముగా నాతనిని దహించినచోట ప్రభుత్వ యాజమాన్యములో నిలిపిరి. ఇప్పటికి గాంధీజయంతిరోజున భారత స్వతంత్రదినము నందున యితరదేశపు నాయకులు వచ్చినప్పుడు రాజఘాటునకుపోయి గాంధీని తలచుకొని పుష్ప గుచ్ఛములుంచెదరు. ఇతర నాయకుల జయంతులయందుకూడా గాంధీసమాధిన దర్శించి పూజించి నమస్కరించెదరు. భారతదేశము పల్లెలలో పట్టణములలో మహాత్ముని విగ్రహము కొల్లలుగా నిల్పి శాశ్వతకీర్తివంతుని విగ్రహములకు నమస్కరింతురు, ఇదీ పూజ్యబాపూజీ జీవిత చరిత్రము.

*

మా మాట...

ఎన్ని పురాణాలు, ఎన్ని కథలు, ఎందరో మహాపురుషులు, ఎన్ని భవ్యజీవితాలు. ఒక్కొక్క పురాణం ఒక్కొక్క రసగుళిక. ఒక్కొక్క కథ ఇక్షు ఖండం, ఒక్కొక్క మహాపురుషుడు ఒక్కొక్క దివ్యజ్యోతి, అన్నీ మనిషికి మంచిని బోధించు అక్షయనిధులే. అన్నీ సర్వకాలిక సత్యాలకు అక్షరభాష్యాలే!

అందుకే వేలాది సంవత్సరాలుగా మన పురాణాలు, రామాయణ, భారత, భాగవతాలు ప్రతియింటా యేదో ఒక రూపంలో చెప్పుకుంటూనే ఉన్నాం. బాలబాలికలకు, ఆమాటకువస్తే అక్షరాలు నేర్చిన చదువరులందరికీ ఆ పురాణ కథల్ని రామాయణ, భారత, భాగవత, విశేషాల్ని మహామనుషుల గాథల్ని సాధ్యమైనంత సరళ, సుందర శైలిలో అందించాలని మా సంకల్పం. ఆ ప్రయత్న ఫలమే ఈ పుస్తకము.

ఎన్నో అపూర్వ విషయాలు చర్చించబడిన పెద్దగ్రంథాలకు దారి చూపే దీపాలు మాత్రమే ఇవి! ఈ చిరుకాంతులలో భారతీయ సాహిత్య భాండాగారాన్ని అన్వేషించుకునే భావి భారత పౌరులకు ఇవి మా చిరుకనుకలు అందుకోండి! మా ప్రయత్నాన్ని ప్రోత్సహించండి! ఉత్తమ సాహిత్య సృష్టికి, ప్రచురణకు ప్రేరణ యివ్వండి!!

ప్రచురణ కర్తలు